TIGHT BINDING BOOK

brown book

UNIVERSAL
LIBRARY
OU_204821
UNIVERSAL
LIBRARY

OSMANIA UNIVERSITY LIBRARY

Call No. Accession No.

Author

Title

This book should be returned on or before the date last marked below.

DUP—43 -30-1-71—5,000

త్రిలోకీవిజయము

[ప్రహసనము]

శ్రీ తిరుపతి వేంకటీయము.

ప్రకాశకులు:

చెళ్లపిళ్ల వేంకటశాస్త్రి అండ్ సన్సు,

వేంకటేశ్వర పబ్లికేషన్సు,

కడియం-P. O.

తూర్పు గోదావరి జిల్లా

1952

హక్కులు సురక్షితములు

వెల 0—12—0

రెండవ కూర్పు వెయ్యి ప్రతులు

Printed at
AVANTI PRESS,
RAJAHMUNDRY.

శ్రీరస్తు

శ్రీమత్పరదేవతాయై నమః

త్రిలోకీవిజయము

(ప్రహసనము)

(కొందఱు ఖేచరులు ప్రవేశింతురు)

ఉపకారప్రియుఁడు:— సహోదరులారా! మానవలోకమున్న పరస్పరద్వేషమాత్సర్యములను గూర్చి నేనెన్నిసారులు మొఱ్ఱపెట్టు కొన్నను మీ రందఱును నా మొఱ నాలకించక యుపేక్షఁ జేసి నా యుపన్యాసము లనేకవాదములఁ ద్రోసినారు. నేఁడు బృహస్పత్యాదిపూర్వాచార్యపరాయణులు పరస్పరద్వేషములు సమస్త భాగములం దీనవస్తు ప్రకృతియు భూలోకస్థితిని దాఁటి నేఁడు కొనసాగెను. అయ్యది యున్నదున్నట్లు నానాలోకవ్యాప్తికి వచ్చుచున్నది. అందులోఁ గొన్నిభాగములు దేవతాలోకమునకే సరిపోవు త్త్వ మునకు వచ్చియున్నవి. ధరిత్రీఖండమాత్రము పూర్వాచార పరాయణుల ప్రతిబంధకమున నింకను పరిపూర్ణత్వమును బొందఁజాలకున్నది. ఇది యింతట విడిచి ప్రకృతాంశమునకు వత్తము. ఈ సంఘములో దేవతలనఁబడు నాకతెగలో వృద్ధి కాత్రిగాఁ గన్పట్టుట లేదని నేను వేఱే నొక్కి చెప్పనక్కఱ లేదు. భగవంతుని యభిప్రాయము మన మెల్లప్పుడును ముప్పది మూఁడుకోటులే యుండవలయు నని యుండదుకదా! అట్టిస్థితిలో

మన మీ విషయమున నేల శ్రద్ధ పుచ్చుకొనఁగూడదో నే నూహింపఁజాల కున్నాఁడను. ఇంద్రాదిదిక్పాలురన్గాని, బృహస్పత్యాదు లగు దేవర్షులన్గాని మన మీవిషయమున నాలోచనచేయుటలోఁ జేర్చుకొనఁగూడదు. వారు స్వార్థపరులు. యజ్ఞాదులలోఁ దినమరిఁగి పూర్వాచారములే మంచి వని వాదింతురే కాని యింతటి యా స్వాతంత్ర్యమెఱింగియు నితరులకుఁ దెలియఁజేస్తురు. పైపెచ్చు మన యుద్యమమునకు భంగము గూడ నొనరింపఁ బ్రయత్నింతురు. ఇట్టి పనులు గట్టుకొని పోరాటము నొనరింతు మన కొక్కప్పు డెట్టియిక్కట్టులేని దుష్పండితులవలన రావచ్చును. అట్టిపొడల నించుకయుఁ జలింపఁగూడదు సుండీ! క్రమముగా మనకు భగవంతుఁడు సహాయుఁడు కాకపోఁడు. ఈ సంఘములో మీమీ ప్రయోజకత్వములు మన మాతపక్షమున కెంతయుం బ్రతిష్ఠితో అయ్యది ముందు విని కాని యీనాఁ డుపన్యసింపఁదలఁచుకొనలేదు. వృథాయాస మెందులకు? (ఊరకుండును)

సంశయాత్మ :—అయ్యా! మీరు పరోపకారచింతతో వచించు సంగతు లన్నియు మా మదికి నెక్కెను, ఎక్కకపోయినను ఎక్కినట్లే యనుకొనుఁడు. నామొదలగువా రెంతయత్నించి బోధించినను దేవయోనివిశేషులలో నేమి, తదితరులలో నేమి మీ యభిప్రాయము నొకరు గాకున్న మఱియొకరేని కొంచెమైనను పాటింపకున్నారు. పైపెచ్చు మిమ్మె కాక మీ పక్షమున నుండు మమ్మునుగూడ నపహాస్యము చేయుచున్నారు. మాకెల్ల

రకు విసువృష్టి అంశములోఁ గొంచె మింపుల కనుకూలింపఁదగిన వారి సందేశిని వెంటఁబెట్టుకొని వచ్చితిమి. వీరింగూర్చి తామే యుపన్యసింప వేఁడుచున్నారము.

ఉప:—ఓహో! మీ వంటి సన్మిత్రుఁ డొకఁడుండ చాలఁడా! మనుష్యుఁడు కృషి వేయువిధముల జేసిన నేమిలాభము? ఆ మర్త్య మీ దేవలోకమునందు మానవులకుఁ గేఁగి తప్పుజాతి తగిలిన యేమేమి చెప్పవలె వ్యాప్తి వంతెనల విన నేను గొంగనపతితాల మిం చింతి కాదు. వినిపించవలె గాని యీ విచారమును సూచించు నొక పద్యమాలికను గూడ వ్రాసితి. ఆహా! యీమెను నాయదృష్టము! మీయొక్క సత్ప్రవర్తనల సన్మానించుటకుఁ జేయుచున్నాను!

సం:—(తెలుఁగో) ఈయన మాటలన్నియు బ్రహ్మాస్త్రి శైత్యములుగానే యున్నవి. పాపము! విద్యాప్రవేశము తక్కువ. యోగ్యుఁడు మాత్రము కాకపోలేదు. (ప్రకాశముగా) ఎవరికి చెప్పునమాట మీ రేల నమ్మవలెను? మన మేము లముకదా! మనసు మళ్ళి యెట్లు సంభవించెడిని?

ఉప:—ఓహో! మీరు నా మతమే తెలియలేదు. ఇక్కడ లేమునే మీ యుపదేశము వారల కెవరికిని నక్కఱుండ వచ్చెను. నే సమరత్వమును గినుకత్వమును నమ్మువాఁడను గాను. భూలోకము మీరు చూచివచ్చినవారే కదా! మీ కిప్పటికిని ఈ వేదన స్మేల వదలకుండవలయును? అందుఁ గొన్ని భాగము లేస్థితినుంచి యేస్థితికి వచ్చినవో చూడుఁడు. దాని

కంతకును మూలము "పూర్వాచారములు వదలుట. జాతిమత ద్వేషములు పాటింపకుండుట" అను నీ రెండే సుమీ!

సంశ :—నేనేమో అంబరమార్గమున నుండి యుద్ధములు చూచితినే కాని దేశస్థుల మంచిచెడ్డ లంతగా గుర్తెరించ లేదు. ఆ యుద్ధములైనను నాకు మన గ్రంథములలో నుండు యుద్ధములవలె నంత మనోహరముగా నుండక యేదో యొక మాదిరిగా నుంటచేఁ జూడఁ బుద్ధి పుట్టినదికాదు. బలమున్నను బలము లేకున్నను, తెలివి యున్నను తెలివి లేకపోయినను తుపాకి దెబ్బ తగిలినంతమాత్రముననే చచ్చుటయే కాని విశేషమేమియును లేదు. భూమిలో భారతయుద్ధానంతరము మనము చూడఁదగినవి లేనేలేవని నా యభిప్రాయము. కొందఱు రాజపుత్రు లప్పుడప్పుడు యుద్ధములు చేసిరి కాని యవియైనను మంత్రశాస్త్రాధికము లేకుండుటచేఁ బౌరుషమాత్రప్రథితములే కాని మనబోఁటులు మెచ్చుటకుఁ దగినవి కావు. నారదుఁడు "యుద్ధము యుద్ధ"మని యెన్నిసార్లు పిలిచినను వినిపించుకొనుటయే లేదు. అదే మెఱుఁగు. పోయి చూచిన విశేషముమాత్రమేమున్నది?

ఉప :—ఓహో! మీ చేదస్తము మఱియును నానాఁటి కధిక మగుచున్నది కదా! మంత్రశాస్త్రము లనికూడ నున్నట్లు చెప్పుచున్నారే! ఇఁక మిమ్మెవరు బాగుచేయనేర్తురు? మీరు నావలెనే కొంతకాలము భరతఖండములోనుండి యచ్చటి బుద్ధి

మదగ్రేసరుల యిప్పటియుపన్యాసములు విన్నపిమ్మటఁగాని మీకీ వెఱ్ఱి వదలదు. మనమేమో అమృతము త్రాగుటచేఁ జావులేనివార మని యుప్పొంగినట్లే మీరు చెప్పు తక్కిన సంగతులు గూడఁ గన్పట్టుచున్నవి. ఒక్క యీ విషయమే మీమది కెక్కునట్లుపన్యసించి బోధించెదను జూడుడు. ఈ అమృతము గరుత్మంతుఁడు దొంగిలించి కొనిపోవుట మన మెఱుఁగుదుము కదా! అప్పుడు కొంచెమో గొప్పో సర్పము లద్దాని ననుభవించినట్లే మన మెల్లరము నొప్పక తప్పదు. అయ్యవి చిరకాలము జీవించుచున్నవా? అట్లనే మన బ్రదుకును గాఁగలదు. "అట్లని సరిగా ముప్పదిమూఁడుకోట్ల దేవత లెప్పటికిని నుండుట కేమినిమిత్త" మని మీరు శంకింపవచ్చును. ఇందులోఁ గొందఱుపోయిరేమో? అంత సరిగా లెక్కచూచినవా రెవరున్నారు? ఈ సమాధానము మీమది కంతగా నెక్కకపోవచ్చును. ఇప్పటి కింతకన్నఁ జెప్పవలసిన యవసరము లేదు కావున నింతతోఁ జాలించుచున్నాను. భూలోకములోని జీవరాసులు "ఎనుబదిరెండుకో"ట్లన్నట్లే యిదియును ఉన్మత్తప్రలాప మని మీరు భావించుకొనుఁడు.

సంశ:—(తనలో) ఈయనతో నెదురు చెప్పుటకన్న నూరకుండుట కొంత మెఱుఁగు. ఏదో చెప్పికొనుఁగాక. (ప్రకాశము) చిత్రము. వీరేఋషిబాలకులు, వీరినిగుఱించి బోధింపుఁడు.

ఉప:—ఓహో! వీరికి నాగరికత బొత్తిగా నుండదు. వీరిపూర్వులే మన కీజాతిమతాదిద్వేషముల నాపాదించినవారు

వీరల కెంత బోధించినను చెవిటివానిచెవిలో శంఖ మూదినట్లే. అయినను సంఘసంస్కర్తల కూరకుండుట తగదని యించుక వచించుచున్నాను. మొగములనిండ భస్మములును, మెడలలో రుద్రాక్షతావళములును, నీరుకావి వస్త్రములును, జందెములును, పిల్లజుట్లును మొదలైన బూర్వవైఖరులు వీరిని బాడుచేయుచున్నవి. కాన, నయ్యవి వదలినపిమ్మటంగాని వీరి కించుకయు మనము బోధింపవలసియుండదు. ఇంతకు నప్పుడే వీరు వేదశాస్త్రము లభ్యసించి తద్విహితదుష్కర్మములు సత్కర్మము లను బుద్ధితో నన్నియునుగాకున్నఁ గొన్నియైనను నాచరించుచున్నట్టులున్నారు. వీరు వినుటకు మా యభ్యంతరము లేదుగాని వీరినింజేర్చుకొన్నచో మన సంఘసంస్కరణము తుదిముట్టదు. భూలోకములో వైదికపండితులన్గాని, మతాచార్యులన్గాని చేర్చుకొనకయే బుద్ధిమదగ్రేసరులు చక్కఁగా సంస్కరించి దేశమును మహోన్నతదశకుఁ దెచ్చియున్నారు.

ఋషికుమారులు :—అవును మమ్మున్ జేర్చికొన్నచో మీ యాటలు సాఁగవు. మేమైనను మీ తెల్విఁతేటలు చూచి వెళ్లుటకే వచ్చితిమి కాని మీవలన బాగుపడుటకు రాలేదు. వేదాధ్యయన మొనరించి తదంగములు చక్కఁగాఁ బఠించి బ్రహ్మచర్యవ్రత మొనరించి స్నాతక వ్రతానంతరమున విధివిహితముగ వివాహమాడి యావజ్జీవాగ్నిహోత్రులమై పరిశుద్ధమ్ములగు శిలోంఛాదివృత్తులచేఁ గాలము గడపి పరమాత్మసాక్షాత్కార సామ్రాజ్యమునందఁబోవు మాకు మీమాటలు నచ్చక

పోవు టొక్కటే దోసముకాని యంతకన్న వేఱేదియును నుండదు. కావునఁ గేవలవిరుద్ధాంశబోధకమ్ములగు మీ యుపన్యాసములు విని మేము బావుకొనవలసిన దేముండును ? "శ్లో. లజ్జా మేకాం పరిత్యజ్య త్రైలోకీ విజయీ భవేత్." మీ యిష్టము వచ్చినట్లు గ్రోఁగుడుగాక. "శ్లో. కథాపి ఖలు పాపానా మల మశ్రేయసే యతః" కనుక మేమిప్పుడే పోవుచున్నారము. (నిష్క్రమింతురు)

ఉప :— (తనలో) ఇఁక బ్రదికితిమి. వీరలు చూచుటకుఁ జిన్నవారలే యైనను మిరియపుగింజలవంటి వారు. మాట సాఁగనీయక చిక్కుపెట్టెదరు. వీరి కుయుక్తులకు సమాధాన మెవఁడు చెప్పఁగలఁడు ?

సంశ :— (నవ్వి) అయ్యా ! చిత్తగించితిరా ? ఇదేరీతిగా నందఱును మమ్ము వేధించుచున్నారు. ఇరుగో వీరే పితృదేవతలు.

ఉప :— అట్టివాండ్రు లేచిపోయినందులకు మీరు శంకింపవలదు. వారలు దుష్పాండిత్యమును వదలనేరరు. మనమందఱమును భ్రష్టులమని వారనుకొందురు. వారికిఁ బైపెచ్చు ప్రపంచములో నెవరును దమమాత్రము చదివినవారు లేరని గర్వము. వారి చదువులు చిలుక చదువులని వేసార్లు నొక్కి వక్కాణించియే యున్నాము. మన మిట్టివారి ధిక్కారములు లెక్కింపక యీ సంస్కరణ భారమును వహింపవలయును. వీరిం గూర్చి యవకాశ మైనప్పుడు మధ్యమధ్యను ముచ్చటించుచునే యుండె

దను గాన ప్రకృతాంశమునకు వత్తము. ఓహో! పితృదేవత లారా! మన మియ్యెడఁ గొన్ని క్రొత్తమార్పులు మార్చుకొన కున్నచో నెందులకుఁ గొనికినత్తము? ప్రప్రథమమున మీరు శ్రాద్ధభోజనములు మానవలెను. ఎప్పుడో సంవత్సరమున కొక సారి మీవారలు పెట్టెద రని నోళ్ళు తెఱచికొని గోతిదగ్గఱ నక్కలవలెఁ గూర్చుండక దేవుఁ డనుగ్రహించిన కరచరణాదు లున్నాఁ దగిన పాటుపడి జీవింపుఁడు. పాటువిషయమున కుడియెడ మలు చూడక యేదియేని యవలంబింపుఁడు. ఈ యుపన్యా సాంతమున లాభకారులగు వృత్తులు కొన్ని మీకు వివరింపఁ బోవుచున్నాను. పూర్వాచారములు మానుట యొకటే మీకు నే నుపదేశించెడి మహామంత్రము. దానివలననే మీకుఁ బర మోన్నతదశ లభింపఁగలదు. మీ జీవనము భూలోకాధీనమై యున్నదని నేను వేఱే చెప్పవలసిన యవసరము లేదుకదా! అక్కడి యిప్పటిమార్పు మీకు తద్దినములు పెట్టకపోవుటచేతనే కొంత తెలిసియుండవచ్చును.

పితృ:—(తనలో) ఈయన చెప్పెడిమాట లేమంత బాగుగా యున్నయవికావు. వేదశాస్త్రవిశ్వాసము బొత్తిగా లేనట్లు కనుపట్టుచున్నది. సోమరితనము మాను మనుటకు వెఱ్ఱి పోదీ యిది యంతయు నెందులకో? అట్లనే యని యొప్పుకొం దము. మన కేమి? ఇంతకును; ఈయన చెప్పినట్లెదో భూలోక మున మార్పు తటస్థించినట్లే తోఁచుచున్నది. తర్పణాదిక మట్లుండ, తద్దినముల సంగతి విరళమైనను, శ్రాద్ధము లేనియు

మునుపటివలెఁ గానరాకున్నయవి. (ప్రకాశము) చిత్తము. మేము మీ యుపన్యాసపు విధులకు లోఁబడు వారమే.

ఉప :—ఊరకే చిత్తమనుట గాదు. త్వరలో నేదో యొకవృత్తిలోనికి దిగవలెను. మీయిప్పటి పయిదంభాచారవేషములు ముందు మార్చుకోవలెను. ఊరక సోమరులై మీ వంశస్థులకు స్వప్నములలోఁ గనుపట్టి ద్రవ్యవ్యయము లొనర్పింపకుఁడు. దానివలన వారు నానాఁటికి హీనదశకు వచ్చుచున్నారు.

సంశ :—అయ్యా! వీరే గంధర్వులు. వీరింగూర్చి యను గ్రహించి బోధింపుఁడు. వీరి వృత్తి దేవరవారెఱుఁగనిదికాదు కదా !

ఉప :—వీరలవలననే మనలోకమునకు ముప్పు మూఁడు చున్నది. ఓహో! మహాగంధర్వులారా! నా మాటలు మీకు విరుద్ధములుగాఁ దోఁచునేమోకదా! మీవిద్య మంచిది కాదని నా యభిప్రాయము కాదు. సంగీతమునందలి గౌరవము పూర్తిగాఁ జెడఁగొట్టినారు. యీ యోఁడువాండ్ర వెంటఁ దాళములు వాయించుకొంచు "తత్తత్త; దిద్దిద్ది" యని శబ్దములు గొలుపుచు నాడించు టట్లుండ నట్టిసమయములయం దాలతాంగులం జూచి వరించెడి బోజుంగులను మీకు జామాతగానో తండ్రిగానో మఱఁదిగానో చూచి గృహములకు నిరభ్యంతరముగ రానిచ్చుచున్నారు. ఇదివఱకే స్వరస్థితి బాల్యములో నుంటం బట్టి సభలకు మీ స్త్రీలరాక కొప్పుకొన్నను నిప్పటిమార్పులలో దానింగూడ ఖండితముగాఁ దప్పింపఁబోవుచున్నారము.

భూలోకమున మీ జాతిపురుషు లనేకు లిప్పు డెట్టి పదవులలో
నున్నారో మీరొకసారి పోయినచోఁ దెల్లముగాకతీరదు. వార
లందఱును దమ యూఁడువాండ్రకు నఁచగా సానులుగా నున్న
వారలకుఁ దగినంత బోధించి తక్కినవిషయము లట్లుండ
"గాగరా" కట్టుటకూడ వలదని కట్టుఁబా ట్లేర్పఱచియున్నారు.
మీకు బుద్ధిలేదా ? మీరిఁక నెంతకాలము స్త్రీదాసులై వార
లొనరించు హేయకృత్యములను సహించుచు జూదరులై త్రాగుఁ
బోతులై పాడయ్యెదరు ? జాతిమతద్వేషములు మానుకొనుట
కేర్పఱచుకొన్న మేము మీ రీదుర్వృత్తిని వదలినంతమాత్ర
మున మాతో సరిగా మిమ్ము గౌరవింప నిశ్చయించినారము.
దేవేంద్రుఁడు మొదలైనవారు మీ స్త్రీల మోమోటమి వలన
సిదివఱకే మిమ్ము రహస్యములో నట్లు గౌరవించుచున్నారు
కదా ! అది ధారాళముగాఁ జేయుటకు మీరు యత్నింపుఁడు.
వేవేగఁ బోయి భూలోకమునఁ బాఠశాలలలోఁ బ్రవేశించి
పరీక్ష లిచ్చివచ్చితిరేని యేదేని యిక్కడనే యుద్యోగములోఁ
బ్రవేశింపవచ్చును. లేదా వర్తక మంతకన్న శ్రేష్ఠమైనది
గనుక దానిలోనైనఁ జేరవచ్చును. లాభకారులైన వర్తకములు
కొన్ని ముందు చెప్పఁబోవుచున్నాను. ఇందులకు పూర్వాచార
పరాయణులగు మీకులస్థులు కొందఱు సమ్మతింపక పోవచ్చును.
వారిని మీరు లెక్కింపకుఁడు. మీ స్త్రీలనుగూడ ముందు
చెప్పఁబోవుచొప్పున మీరు దిద్దుకోవలెను. లేనిచో మీకు
గౌరవము దక్కదు. కన్నులు తెఱవవలెను.

గంధ :—(తమలో) మే మెప్పుడేని కన్నులు మూయు చున్నంగదా! ఇప్పుడు తెలవవలసినది. ఇది యేదో వెత్తిగా నున్నది. (ప్రకాశము) చిత్రము.

ఉప :—ఊరక చిత్రమనుటగాదు. త్వరలోఁ బనిచేయ వలెను. మీ కింతవఱకు వచ్చియున్న విద్య సామవేదము లోనిదే కదా! అందుచేఁ బూర్వాచారుల మతమునఁగూడ మీకు వేదాధికారముగూడ నున్నట్లు తేలుచున్నది. ప్రప్రథమ మున దూరదేశము పోయి యన్యభాష లభ్యసించుట కష్ట ముగాఁ దోఁచినచో వేదము లేసి యభ్యసింపుఁడు. అవి యచ్చు పడియే యున్నవి. స్వరముతో నంత యవసరములేదు. "వేదము వలన నేము చేయవలసినపని యేమున్న" దని మీరు శంకింప వచ్చును. మీకేగాక వానివలన నితరులకును నంత ప్రయోజ నము లేకుండుట నిక్కమే యైనను "మాకే వేదములు వచ్చు" నని చెప్పెడి యీ ఋషిపిశాచములను వెక్కిరింపనైనను ఉప యోగపడెడిని. ముందు వీరల నడఁగఁద్రొక్కిన పిమ్మటఁగాని మనసంఘము వృద్ధిలోనికి రానేరదు. "మనమవి చదివినచో ముంపనాశనమగుదు" మని మీ జాతిలోఁ గొందఱు మూర్ఖులు మిమ్ము భయపెట్టవచ్చును. శకుంతల మీ జాతిలోనిదే యని మీ రెఱుఁగుదురు కదా! ఆమెకు వేదము ఘనాంతమువఱకుఁ గాకపోయినను సంహితవఱకు వచ్చు నని యిప్పటివా రనేకులు వ్రాసియున్నారు. ఇంతకన్న మీకు ప్రమాణ మేమికావలెను?

సంశ :—అయ్యో! వీరే అచ్చరలు. వీరిఁగూర్చి యను చితములు నిర్ణయింపుఁడు.

ఉప :—ఏహో! ఇది "ఎలుఁగుబంటితెంటసము" వంటిది కదా! అయినను సంస్కార్త లూరకుండఁగూడదు. ఓహో! సోదరీమణులారా! భూలోకములోని వేశ్యలకన్నను మీయవస్థ యిప్పటి మా మార్పునుబట్టి కడు గహనముగా నున్నయది. మీరు సముద్రమథనకాలమునఁ బుట్టి రను పురాణవాక్యము లయుక్తికము లగుటచే నంత నమ్మదగినవిగాఁ గనుపట్టవు. వారలకుఁ దండ్రిమాత్రమే నిర్ణయింప నర్హుఁడు గాఁడు గాని మీకుఁ దలిదండ్రు లిరువురును నట్టివారే. ఇట్టి తలిదండ్రులు లేని దిక్కుమాలిన పిల్లలను భగవంతుఁ డెందులకు సృష్టిచేసెనో నాకుఁ దెలియరాకున్నయది. ఆ మహానుభావుఁడు సృజించిన పదార్థము లన్నియు ననఁగాఁ గడు నపకార మొనరించు తేలు మొదలుకొని యేదో ప్రయోజనము లేకయుండవు. ఇది మా యాత్మవేదసిద్ధాంతము. అట్టి మాకు మీ యుత్పత్తికిఁ దగినసార్థక్యము కనుపట్టదు సరికదా! పైపెచ్చు మీవలన ననేకకష్టములు జనులకుఁ గలుగుచున్నవి. అక్కటా! హేయాతిహేయమ్మగు మీ వృత్తి దలంచుకొన్నచో మీకు సిగ్గు లేదుకదా! మీకై యాశపడి విప్రులనేకులు యజ్ఞములు చేసెద మని చెప్పి గృహస్థులను యాచించి పీడించుచున్నారు. వృథాగా గోవు మొదలైన జంతువులను చిత్రవధగాఁ జంపుచున్నారు. కొందఱు భూములు మొదలైనవి విక్రయించి యా ద్రవ్య మాదుష్కర్మ

ములకు వెచ్చించుచున్నారు. భూలోకమున నఖండనాగరికత వర్ధిల్లినను ఇప్పటికిని గొందఱు పూర్వాచారపరాయణు లిట్టి పాపకృత్యములను మానకున్నారు. దాని మొదలంట నశింపఁ జేయుటకు ముందు మీరీవృత్తి వదలుకోక తప్పదు. తాటిచెట్లున్నంతవఱకును మద్యపాన మడుగంటదు. మీతోపాటు మేము హవిర్భాగములు వదలుకొనుచున్నారము. ఇందులకు స్వార్థపరులైన దేవేంద్రాదు లంగీకరింపకపోవచ్చును. మీ రవి లెక్కింపవలదు. నానాఁటికి మన సంఘ మెక్కువయై వారి మాటలు పిచ్చికూఁతల క్రిందఁ బరిణమింపఁగలవు. అయ్యో! మీరింతకుమున్ను కనుచున్న సంతానములఁ దలఁచికొనుఁడు. భూలోకమున నిర్బంధవైధవ్య మనుభవించు దుశ్శీలల సంతతిం బలె నియ్యదియును జావఁగా మిగిలినది యొకులపాలే యగుచున్నది. ఈ దేవతల కట్టుఁబాట్లకు జంకి యీ పిల్లల నక్కడనే విడిచి వచ్చుటయే కదా! ఇంత యనర్థము కలిగించుచున్నది. ఇఁక మా స్త్రీలకే మేము సంతానము నంగీకరింపనున్నారము. కనుక "త్రింశత్కోటి" యను సంఖ్యతో నియమ మవసరము లేదు. మీరు పూర్వమువలెఁ బత్నులతో మఱియొకరితో మీ పిల్లల నిఁక నర్పింపక యియ్యెడకే తీసికొనివచ్చి బాల్యవివాహముమాత్రము చేయక ప్రౌఢయైన పిమ్మటఁ దగినవరుని కిచ్చి పెండ్లి చేయుఁడు. తపోవిఘ్నములు మొదలైన కార్యములకు మి మ్మాసింపవలసినయవసరము లేదు గాన మీరుకూడఁ దగినవరులం బెండ్లియాడి సంసారిణులుగా మాఱుఁడు. ప్రకృతస్థితిం

బట్టి మీ కులస్థులనే పెండ్లియాడుచుంటిరేని ముందుముందు నాగరికత భూలోకమునందువలె మనకుఁగూడ నతిశయించెనేని జాతిమతవైషమ్యములు లేక పెండ్లిచేసికొందురుగాక! అక్కటా! రంభా! నీ తత్త్వము దలంచుకొన్నచో నీయొడలు నీకుగాదా! అయ్యో! హారిణీ! నీస్థితి స్మరించుకొన్నచో నీకు భీతి వొడమకున్నదా? అమర్త్యత్వము మిమ్మెంత పీడించుచున్నదో చూడుఁడు. మీ యాంతరంగిక బాధలు మీ రెఱుఁగనివి కావు కదా! ఆ వ్యాధులకుఁ దలఁకి శరీరత్యాగమేనిఁ జేయుటకు స్వాతంత్ర్యము లేనిమీజీవన మెంత పరాధీనముగా నున్నదో చూడుఁడు. ఇఁక మీరు యజ్ఞాదులు చేసివచ్చిన వైదికపిశాచములతోడఁగాని యుద్ధములలోఁ జచ్చిన రాచపీనుఁగులతోఁగాని స్నేహింపకుఁడు. భూలోకములోఁ దగినకట్టుదిట్టము లేర్పఱుచునే యున్నవి గాన నట్టిదురవస్థ మీ కికఁ దటస్థింప దనియే నా నమ్మకము. మీ రిదివఱలో నభ్యసించిన సంగీతాభినయకామశాస్త్రములలో మూఁడవదిమాత్రము త్యజించితిరేని సంసారిణులుగా నుండవచ్చును. అంతవఱకేపైని మాకులకాంతలకుఁగూడ మేము చెప్పించుచునే యుందుము. మీరు నీతిని దెలుపఁదగు గ్రంథములు కొన్ని చదువవలసియున్నది. అంతతో మీరు సంసారిణులుగా మాఱుట కేయభ్యంతరమును నుండఁగూడదు. "ఇంతకాలము వ్యభిచారిణులమై యిప్పుడు సంసారిణులుగా నెట్లు మాఱఁగూడు" నని శంకింపవలదు. మనకన్న వేయిరెట్లు నాగరికత వృద్ధిగల దేశములలోని స్త్రీలు కొందఱు

విశ్వస్తావస్థలో నట్లు కొంతకాలముండి పదపడి కుటుంబినులుగా మారుచున్నారు కారా? ఎప్పటికేని దుష్కృత్యము మాని యోగ్యతను సంపాదింపవలయు ననియే కాని సదా యొకటే తీరున నుండవలయు నని భగవంతుని యభిప్రాయ మైనట్లు నాబుద్ధికి గన్పట్టదు. మార్పులవలనఁగాని దేశమునకు మహోన్నతస్థితి గలుగదు. అట్లని "ఇదివఱకు నోటితో భుజించువారు తద్వ్యతిరేకముగా భుజించుటకూడ నొకమార్పే యగునా?" అని మీరు శంకింపవచ్చును. అట్టి పెంకెశంకలకు మే ముత్తరవాదులము గాము సరిగదా! వా రెంత మహాపండితులైనను మా దృష్టికి గడ్డిపరకకైనఁ గొఱగారు. చదువు వేఱు సద్గుణములు వేఱు. మీ రీపాటికి సిగ్గు దెచ్చుకొనుఁడు. అట్లని సభలలోనికి వచ్చి పురుషులతోపాటు వ్యవహరింపఁగూడ దని మా యభిప్రాయముకాదు. అట్లయిన నో మీచదువునకు సార్థక్యమే యుండదు. ఇఁక నొకటి మీ రిప్పుడు చదువుకొన్న చదువు దేశమును బాగువేయుట కించుకయుఁ బనికిరాదు. అందులో సంగీతాభినయములు మాత్రము పనికివచ్చు నని యిదివఱలోఁ జెప్పియే యున్నాను. ఈపైని మీరు లోకజ్ఞానము వృద్ధి పొందింపఁదగు పుస్తకములు కొన్ని చదువవలెను. అట్లని పురాణాదులు చదువవలసినదని కాని, కావ్యాదులు చదువవలసినదని కాని మా యభిప్రాయముకాదు. ఇందులో మొదటివి విరుద్ధగాథలతోడను, రెండవయవి యలంకారాదులతోడను నిండి జగమునకు మహాపకార మొనరించుచున్నయవి. దానికిం దగిన

హోత్తములు ముందు వివరించుచున్నాను. ఆ పుస్తకములైనను అక్కడక్కడ స్వకపోలకల్పితములు గాకున్నను కొన్నియలంకారములే కాక కచాద్యవయవవర్ణనలలో నాయాకవులు పొరపాటుచేతనో చిరకాల పూర్వాచారపరిపాటిచేతనో చేసియున్నారు. ఆ భాగములు వదలివేయవలయును. "ఇట్లనుటకన్న నంత హేయములగు నవయవములే మనము వదలుట కొంత సుళువు గాదా!" అని కొందఱు శంకింపవచ్చును. వారికి మే ముత్తరవాదులము కాము; తిరిగియుఁ జెప్పనక్కఱలేదు. వీలైనచో నవియును వదలుకొందురుగాక! ఆ పుస్తకములకు మీకు గురువులవసరములేదు. వ్రాసిన కవులు విజాతీయభాషలలోఁ బరిపూర్ణులు గాకున్నను కొద్దిగొప్ప పరిచయము కలవారు గనుక సులభశైలిని వ్రాసియున్నారు. ఇపుడు వ్రాయుచున్నారు. ఇంకను వ్రాయనున్నారు. ముఖ్యముగా జాతిమతాదివైషమ్యము మీరు వదలవలెను. ఒకవేళ మీరు "నే మిదివఱకే యీ వైషమ్యమును పాటింపక సోమయాజులు మొదలు సాహేబయ్యవఱకును చేర్చికొనుచునే యున్నారము" అని కుయుక్తి చెప్పవచ్చును. ఏమైనను అది వ్యభిచారమే కనుక నాదరింపఁ దగినది కాదు. "ఇదిమాత్రము వ్యభిచారము కాదా! ఆ శబ్దమునకు ముఖ్యార్థము కట్టుదప్పుటయే కదా! పళ్లు రాలఁగొట్టుకొనుట కేరాయియైన నొకటే. ఏదో యొకవ్యభిచార మిప్పుడు మాత్రము తప్పినదా?" అని కొందఱు మీకు దుర్బోధ చేయవచ్చును. అది శుద్ధశుష్కతార్కికు లొనరించెడి దుర్వాదము

గనుక మన మట్టియుక్తులు పాటింపఁగూడదు. "వేశ్యావ్యభిచారముకన్న మతవ్యభిచారమే మెఱుఁగని యంగీకరించినచో నీతి వృద్ధియగుట నిక్కమేనా?" అని మీరు శంకింపవచ్చును. ఆఁ! నిక్కముగా మతవ్యభిచారమువలన నీతి యధిక మగు నని మేము నిలిచి చెప్పఁగలము. అట్లని యెల్లరును నీతికిఁ గుదురులే యగుదు రని చెప్పవలనుపడదు. ఎంత సంస్కరించినను కొంద ఱటు మఱికొంద ఱిటు నుండకమానరు. ఏది యెట్లయినను మీ కులములో మీ వంటి పేరుగలసానులు నలుగురైదుగురు తగినపని చేసినంగాని యీ వ్యభిచార మడుగంటదు. "అట్లయిన మీలో వ్యభిచారము నెట్లు పోఁగొట్టుకొందురు?" అని మీరు శంకింపవచ్చును. దానికి మీరే ప్రథమకారణము గనుక దీనితో పాటుగా నది కొంత తగ్గఁగా మిగిలినది విధవావివాహాది స్థాపనచేఁ దగ్గింప నెంచినారము. ఇట్లు తగినంత ప్రయత్నము చేయక పోయినచో మనస్వర్గమున కున్నతస్థితి కలుగనేరదు. బృహస్పత్యాదు లిప్పుడు మన మేదో యున్నతస్థితిలో నున్నారమని కులుకుచున్నారే కాని గురిగింజసామెతగా మనదోషము లించుకయుఁ దెలియకున్నారు. మనకుఁ దినుట కన్నమైనను లేదు కదా! "కల్పవృక్షకామధేనుచింతామణ్యాదులు మనకుఁ గోరికల నిచ్చుచున్నవి కదా!" అని కొందఱనవచ్చును. ఒకవేళ వాదసౌకర్యార్థము క్షణకాల మవి యట్టివియే యని యొప్పుకొన్నను, ఇంతమందికి నొక కామధేనువువలనఁగాని యొక చింతామణివలనఁగాని యేమిత్రృప్తి కలిగెడిని? ఇఁకఁ గల్పవృక్ష

ములు. అవియేని లెక్కకు మిక్కిలి లేవు. "కల్పవృక్షో దదా త్యేవ" అనుటవలన నెఱిఁగినయీవి కాదు కదా! అట్టియీవి వలన నేమిప్రయోజనము? ఇట్టి దోషములు చూపఁబూనినచో నెన్నియో పుటలు నింపవచ్చును. గాన నింతటితో విరమించు చున్నాను. మీకు భగవంతుఁడు పాతివ్రత్యసంపాదనార్థము తోడ్పడుఁగాక !

అప్స :—(తమలో) ఈయన చెప్పుసంగతు లన్నియును కటికుక్కను గంగిగోవును జేయుసామెతగా నున్నయవి. కానిమ్ము. అట్లనే యొప్పుకొందుము. మన మీయనపై యుక్తులను జెప్పఁ గలిగినను నీసభ్యు లంత యాదరింపరుకదా! (ప్రకాశము) చిత్తము, తమయాజ్ఞ శిరసావహించుచున్నాము.

ఉప :—చిత్త మన్నంతఁ బ్రయోజనము లేదు. మీలో రంభయును, ఊర్వశియును, మేనకయును, వరూధినియును ముఖ్యముగా నీకార్యమును పూని పురుషులకన్న నెక్కుడుగ నిలిచి ధైర్యస్థైర్యములతోఁ గృషిచేయవలెను. మీరు పురాణ వైరాగ్యమన్న ట్లెక్కడి దెక్కడనే దులిపి యొక్కతె నలకూబ రుని యుద్యానవనమునకును, వేఱొక్కతె పురూరవుని సౌధ మునకును, మఱియొక్కతె విశ్వామిత్రుని తపోవనమునకును, ఇంక నొక్కతె ప్రవరాఖ్యుని యగ్నిహోత్రశాలకున్ బోనెంచి నచో సంస్కరణ మగ్నిసంస్కరణ మగును. మీ రందఱును మా స్త్రీలతోపాటు సమాజము లేర్పరచుకొని యాయావిష

యముల నుపన్యసించుచు నరమరిక మాని యుపన్యాసముల వలనఁ దేలిన సారాంశముల నాచరణలోనికిఁ దేవలయును. మేము సంశయింపని జాత్యాదులవిషయమై మీరు కొంచెము సంశయించుచున్నట్లు మీ రింతకుమున్ను పలికినమాటలవలన సూచన యగుచున్నది. కాని, అది మీకుఁ బూర్వాచారములు తలకెక్కి చేయుచున్నదుర్బోధనే కాని వేఱు కాదు. ప్రప్రథమమున జాత్యాదిభేదము లెవ్వియును లేనియట్లును, పిదప స్వార్థపరులచే నియ్యవి యన్నియుఁ గల్పింపఁబడినట్లును వేదములవలననే తెలియవచ్చుచున్నది. అవి మీ పురుషు లభ్యసించి మీకు బోధింపఁబోవుచున్నారు గాన వానిఁ గుఱించి యిప్పుడు చెప్పక విరమించుచున్నాఁడను. కొందఱు "వేదములలో నుండుఁగాక లేకపోవుఁగాక దీనికి వేద మెందులకు? శిశువు పుట్టినప్పుడు లేని కట్టుఁబాటు లనేకములు పెద్దయైనకొలఁదిని గలుగుచుండుట లేదా! అట్లనే క్రమముగా నాయాకట్టుఁబాటు లేర్పడవచ్చును." అని చెప్పి సంతసించుచున్నారుకాని వారి కుయుక్తులు కేవల నిర్వ్యాజ పరోపకారపారీణులు వినఁదగినవియు, జవాబు చెప్పఁదగినవియుం గావని మీకిదివఱకే బోధించి యున్నాఁడను.

సంశ:—అయ్యా! వీరే పిశాచరాజులు. వీరివృత్తి తమ రెఱుఁగనిది కాదు.

ఉప:—ఓహో? వీరియవస్థ దలఁచినచో నాకు నోరు రాకున్నయది. ఓసహోదరులారా! ఓపిశాచమహాశయులారా!

నే నేమి సేతును. నే నీసంస్కరణము భూలోకము ననుసరించి చేయఁబూనుకొన్నసంగతి మీ రెఱిఁగియుందురుకదా! అచ్చటివా రెవ్వరును మీయునికి నొప్పుకొనుట లేదు. ఏమంటిరా? మిమ్ము నొప్పినయెడనే మంత్రవేత్తల నొప్పవలెను. దానితో పాటు మంత్రములు, వానితో వేదములు, వానితో శాస్త్రములు, స్మృతులు, పురాణములు మొదలైనవి త్రాటితో దబ్బనములు కాకతీరదు. మా సంస్కరణ మాత్మవేదానుసారముగా నుండు. అట్లని వెనుకటి నెవ్వియును నమ్మ పని మీ రనుకొన వలదు. మన స్థితిగతులంబట్టి యోజించి యుండుఁగల సంగతులు విరుద్ధములు గాసితో నంతవఱకు వేదాదికమే యన నక్కఱ లేదు, తందనపదములైనను స్వీకరింతుము. ఈ వేదమున కాత్మాంగములే యంగములు గాని శిక్షాదులవలె వేఱే యంగములు లేవు. ఇవి కడు సులభశైలిని భూలోకములోని బుద్ధిమదగ్రేసరులచే వ్రాయఁబడినవి. అవి యనుభవమున కందుకయు జంకవు. దీనినింబట్టి మీయునికి సిద్ధాంతీకరింపఁబడదు. మీ స్థితినే మే మంగీకరింపకున్నప్పుడు మీ విషయమై సంస్కరణ మనవసరమేమైనను సించుక బోధించుచున్నాను. మీ రిప్పటి నుండి యీ పేరు దీసివేసికొని నాగరికత కనుకూలమైన నామమును జాతిబోధకముగాకుండునట్లు ధరించి పూర్వమువలె నెల్లర నావేశింపక పూర్వాచారపరాయణులను మాత్రమే తగుమాత్రము పీడించుచు జీవింపవలయును. మీకు బుద్ధి వృద్ధిగాఁదగు కొన్నిసంగతులు కలవు. నడినెత్తి పెంచుకొనుట, కనుబొమ్మల

మధ్య కేశములు పెంచుకొనుట మొదలగు సాధనములవలనఁ గొంత యున్నతస్థితికి వచ్చి యిప్పుడిప్పుడు మా యుపన్యాసములు వినుటవలనఁగూడఁ గొంతనాగరికత హెచ్చుచేసికొని పడిపడి యావేశించినచోట్లనేని మంత్రవేత్తలకు జంకక మా వలెనే ప్రతిఘటించితిరేని యిప్పు డాక్షేపించుచున్న మేమే మిమ్ములనుగూడఁ బూర్వాచారపరాయణత తగ్గిన ట్లూహించి సంఘములో ధారాళముగాఁ జేర్చుకొందుము. నవనాగరికుల నావేశింపకపోవుటయే మీకు మొదటి యుపదేశము. ఒకవేళ నావేశించినను స్త్రీలనుమాత్రము చేరవలదు. ఏమంటిరా ? అట్టియెడల నిష్కారణముగా నది కొంటెతనముగ భావించి వారా యబలను తాడింతురు. దానిపై మీ బాధకన్న నాబాధ యెక్కువై దుఃఖపడవలసివచ్చును. మనస్థితి యిప్పు డిట్లు మాత్రి నది గాని పూర్వము మహోన్నతదశలో నున్నదనుట కించుకయు సందియము లేదు. వేయిమాటలేల ? ఆదికాలమున మహిషాదిమృగములకుఁగల నాగరికతయేని యిప్పుడు మనకున్నట్లు లేదు. దీనికి ముఖ్యకారణము కట్టుఁబాట్లను హెచ్చించిన ఋషిపిశాచములే కాని వేఱుకాదు. మహిషాసురుని ప్రతాపము మీ రెఱిఁగినదే కదా ! ఆయన దేవతలను సవతితల్లి సంతతిఁవాడే. ఆ స్థితి దలఁచుకొన్నచో పరోపకారపారీణుల కిప్పటిస్థితి యెంత శోచనీయముగా నున్నదో చూడుఁడు. ఇప్పు డనేకమతములై యొకరిం జూచిన నొకరు స్నానము చేయుట దగ్గఱకు దిగిన మనదురవస్థ నేమనవచ్చును ? ఓహో ? పూర్వా

చారపిశాచమా! మఖ్యాంకను నేలవేధించెదవు? ఏమంత నిన్ను గౌరవించుచున్నామని మమ్ము వదలకున్నావు? కాలు పట్టుకొని లాగినఁ జూటు పట్టుకొని వ్రేలాడెదవేమి? నీ ప్రభావము గలిగించు దురవస్థలు మా వారు కేవలమూర్ఖతచేఁ బాటింప కున్నారు గాని, యెన్నెన్ని యున్నవి. అన్నింటికేమి; పూఁటకు గతిలేక "పేరు గొప్ప, ఊరు దిబ్బ" అన్నట్లు భూసురేంద్రుల మని పేరుపెట్టుకొన్న దరిద్రధ్వజము లొనర్చు హోమాదుల లోని యాజ్యాదిహవిస్సు మా కన్న మగుట నీవలననే కదా తటస్థించుచున్నది. ఆ దిక్కుమాలిన మెతుకు లెప్పుడేని సరిగా నుడుకుచున్నవా? అవియేని అగ్నిగాఁ డెంగిలిచేయకుండఁ దెచ్చి యిచ్చుచున్నాఁడా? వాఁడు తినఁగా మిగిలిన యుచ్ఛిష్టమా మాకర్మము కాలి మేము తినవలసినది! అది పవిత్ర మని సాధించుటకు "ముఖం స్త్రీవహ్ని వాజినా" మని ధర్మశాస్త్రమా! ఆయెంగిలికే యొప్పుకొన్నను "శ్లో॥ కాకమాంసం శునోచ్ఛిష్టం స్వల్పం తదపి దుర్లభమ్" అన్నట్లు కడుపు నిండకపోవుటా! ఆహా! దైవమా! నన్ను దేవతలలో నెందులకు పుట్టించితివి? ఇట్టి పరమమూర్ఖులు నీసృష్టికి సమ్మతు లెట్లైరి? ఇంద్రుఁడేమంత యోగ్యుఁడు? ఈతఁడు గౌతమునికొంప గూల్చుట నీ కంగీకార మేనా? ఇట్టివాఁడు మాకు రాజా? చంద్రున కంతమంది భార్య లెందులకు? ఇతనింబట్టియే కదా! తురుష్కులీవిషయమున మితిలేని వివాహము లొనరించుకొను టట్లుండ నిర్భయముగా నెందఱి పాతివ్రత్యమునో భంగించుచున్నారు! ఇతనికంటె దేవత

లలో యోగ్యుఁడు లేఁడనియా తురుష్కుల కీతని దైవముగా నేర్పఱచితివి ? ప్రపంచము పుట్టినది మొదలితఁడు దక్క గురుదారాపహరణ మొనరించినవాఁడు లేకున్నను నీతని నొక్కని నాధారము చేసికొని "దేవత లందఱును అపాత్రులే" అని మూర్ఖులగు కవులు మమ్ము నిందించుటయేని నీకుఁ గష్టముగా లేదా ? ఏమి కర్మమో ఆ కవులకు దీనిం బట్టియేని "అకృత్యములు పూర్వకాలమునఁ దక్కువగా నుండెడివి" అని తోఁచక విను దజ్ఞాన ముత్పన్నై ఆయా యకృత్యములలోఁ గొందఱు కొన్నింటిని మఱికొందఱు మఱికొన్నిటిని నాధారముగాఁ జేసికొని తమయిచ్ఛకు వచ్చినట్లెల్ల మూర్ఖులకు బోధించి క్రొత్త యేర్పాటులు మొలకలెత్తింపఁ దదనుసారముగా మేముగూడ నెప్పటికప్పుడు మార్చికొనుచుంట నీకు న్యాయ్యమనియే తోఁచుచున్నదా ? కశ్యపున కిరువురు భార్య లెందులకు ? ఈ హేతువుననే కదా, రక్కసులకును మాకును వైషమ్య మెప్పటికిని వదలకున్నయది. బృహస్పతి యేమంత యోగ్యుఁడని దేవమంత్రిగా నొనర్చితివి ? అతఁడు శిష్యగృహీతయగు భార్యను మరల నంగీకరించుట యెంత నింద్యముగాఁ దోఁచనిదే యైనను గర్భవతి యగు నన్నగారిభార్యపై మదోన్మత్తుఁడై పడుటయేని గర్హ్యమని నీకుఁ దోఁచలేదా ? ఇంకను వీరియకృత్యము లెన్ని లేవు ! అశ్వినులకు యజ్ఞభాగ మేల లేదు ? నిన్నన నేల? నీవును వీరిలోఁ జేరినవాఁడవే. శ్రుతు లెందుకు ? స్మృతు లేమిటికి ? పురాణము లడుగుకొని తినుటకా ? ఆ యీ యేర్పాటు

లకు లోఁగనివారియెడల నియ్యావి యించుకయుఁ గనలనేరవు కదా? అట్టి వీనితో నేమిప్రయోజనము? తగులఁబెట్టనా? పై పెచ్చెన్నిదురాచారములు బోధించుచున్నవి! వజ్రాదులయం దంత గౌరవ మేమి? చాపరాళ్ళయం దేల లేదు? సర్వజనోప యుక్తములైన వస్తువులకన్న సురుపయోగవస్తువులయెడల నాధిక్య మెందుకు పెట్టితివి? పశువులకన్న మనుజుల విశేషమేమి? అవి యెన్నియుపయోగములు చేయుచున్నవి! అందులో దున్నపోతులంబట్టి చూచుకొందము. ఆహా! ఇయ్యావి దుక్కి దున్నును. బండి లాగును. గోనెలు మోయును. ఇంకను లెక్కకు మిగిలినయుపకారములు వీనివలన నున్నవి. మనుజులజీవనమే వీనిలో నున్నయది. వేయేల? సృష్టికి మూల మియ్యావియే కదా! అందులకే కాఁబోలును కొంతకాల మేతద్వంశస్థుఁడగు మహిషాసురునకు రాజ్య మనగా స్వర్గాదుల నెల్లఁ బరిపాలనాయోగ్యములుగాఁ జేసియున్నాఁడవు. ఇచ్చినవాఁడవట్లుంచక తిరిగియు దేవతల కిచ్చుటచే నీకరుణాగూడఁ జంచలమని చెప్పవలసి వచ్చుచున్నది. ఓహో! గాడిద యని యెల్లరును నీచముగాఁ జూచుచున్నారు! దాని యోగ్యత యేమని వర్ణింతును? గుఱ్ఱమునకును దానికిని యోగ్యతలో సహస్రాంశ మంతరము. దానికిఁ గోపము, దీని కది లేదు. దానికి నవుకరు లెంతయో శుద్ధికి యత్నింపవలెను, దీని కది యక్కఱ లేదు. పరమాత్మవిధమ్మున స్వయముగనే పరిశుద్ధమైనది. దాని పోషణ కెంతో కర్చు పెట్టవలెను. ఇయ్యది తనంతఁ దానే తిరిగి

పొట్టఁబోసికొని లోకుల కెల్లను గౌరవాద్యర్హతలను గల్పించెడి చాకలివాండ్రకుఁ దోడగుచున్నయది. ఆహా! చాకలివాండ్రెంత మహానుభావులు! వీర లొసంగినబట్టలు కట్టుకొనుటచే నెంత విద్యావిహీను లైనను మహాసభలలో నఖండపాండితీమండను లగువారలకన్నను నగ్రపూజాభాజను లగుచున్నారు. ఓహో! ప్రమాద మయ్యెఁగదా! ఇందులో నత్యావేశముచే వేదాదికము నీదే యని కూడఁ జెప్పితిని గాఁబోలును? అయ్యది స్వార్థైకపరాయణులగు ఋషిహంతకులు కల్పించియుందురు. కావుననే వానికిఁ గొంద ఱుత్పత్తికాలమునుగూడ నిర్ణయించియున్నారు. అయ్యవి యసత్యము లెట్లగును? అనేకు లగు స్వార్థపరులు వ్రాయుటం బట్టియే "శ్లో. శ్రుతిశ్చ భిన్నా స్మృతయశ్చ భిన్నా। మహాఋషీణాం మతయశ్చ భిన్నాః" అని తద్బోధకమ్ములగు నాచారములి ట్లఘోషించుచున్నవి.

సంశ:—అయ్యా! తమరు పిశాచములవిషయమై చెప్పుచు మధ్య నేదో శాఖాచంక్రమణ మొనరించుచున్నారు. వారి గతి యేమిచేసితిరి?

ఉప:—ఓహో! మిత్రులారా! అప్రస్తుతప్రసంగి నగునన్ను క్షమింపుఁడు. ఇఁకఁ బ్రకృతమునకు వత్తము. వీరివిషయమై మన మంతగాఁ జేయవలసిన యుపకారము లేదు. సోమరితనముచే నొరులఁ బీడించుట మాని యాత్మవేశానుసారముగా నాగరికత సంపాదించికొని తఱచుగా నుపన్యాసములు వినుచుండ

వలెను. ముఖ్యముగా సోమరితనము మాని పాటుపడుట యావశ్యకము.

సంశ:—మీరు చెప్పినట్లు పాటుపడుటకేని వీరిలో నానాభేదము లున్నవి. అందులోఁ గొందరికిఁ దప్ప నేకులకుఁ గరచరణాదు లుండవేమో? అందుకేని యెవరినో యావేశింపవలెను.

ఉప:— అట్లయిన వీరికి ముందు మనము విద్య నేర్పితిమేని యయ్యది వివేకము గలిగించి నానాఁటికి మహోన్నతస్థితికిఁదీసికొనివచ్చును. మీలోఁ గొందఱు తీరిక చూచుకొని రాత్రివేళనైన నొకటి రెండుగడియలు ప్రతిఫలము గోరక విద్య గఱపుటకుఁ బూనుకొనవలయును.

పిశా:—అయ్యా! మాకు రాత్రి తీరిక కాదు. నే మొక్కడికేఁబోయి యాహారము దెచ్చికొనెడివేళయే యదికదా!

ఉప:—అట్లయిన వీరియవకాశముంబట్టియే మనము చెప్పవలెను. మీయందఱికిని నంత నొక్కట చెప్పుట కాదు గాని: వీరి కొక పాఠశాల స్థాపింపవలసియున్నది. ఇందులకుఁ మీకుఁ దోఁచిన సహాయము చేయక తీరదు. శాల కట్టించునీలోపున మాత్రము మన మూరకుండక "క్షణశః కణశశ్చైవ విద్యామర్థంచ సాధయే" త్తన్నట్లు మనగృహములలోనే కూర్చుండఁ బెట్టి పాఠములు చెప్పవలెను.

పిశా:—మహారాజా! నీవు మాపాలిటికి దేవుఁడవు. అట్లనుగ్రహించవలెను.

సంశ:—తమరు మొదట సెలవిచ్చినట్లు శాలాస్థాపనమే ముఖ్యముగాని యిండ్లకు రప్పించితిమేని స్త్రీలు భయపడుట యట్లుండ "నిండుగృహముల కివేమి వాసెన్నా" లని మనలం దిట్టుదురు. పై పెచ్చు పిల్లలు జంకి జ్వరాదులపా లగుదురు. అప్పుడు లేదని చెప్పుచున్నమననే భూలోకమున మరిడీజాడ్యముల లోనైనప్పు లమ్మవారిం బూజించినట్లీ పిశాచములకు దాసులము కావలసివచ్చును. ముఖ్యముగా నీవిషయము స్త్రీలంగీకరించరు.

ఉప—ఓహో! ఇది ప్రతిగృహస్థునకును బాధించుచున్నదే. ఈపిశాచములకన్నను మనస్త్రీలయవస్థ కడు శోచ్యముగా నున్నది. ఎక్కడనో యొక్కతె చదువుకొన్నది యున్నను నూఱుకాకులలో నొకకోవెలయై పాడగుచున్నది. ముందు స్త్రీవిద్య వ్యాపించినంగాని మనము మహోన్నతదశకు రాజాలము కనుక నీపిశాచములకు మీరే గతి గల్పింపుడు.

సంశ:—గతి కేమున్నది? శ్మశానవాటికలును, రథ్యావృక్షములును, పాడుదేవళములును, ఇంకను తత్తుల్యములగు జ్యేష్ఠాంబాకటాక్షవీక్షితములగు మఱికొన్నిచోటులును తప్ప వీరికి శాలాస్థానము గనుపట్టదు.

ఉప:—అట్లయిన మాన మక్కడికే పోయి యుపదేశించుచుండవలెను. మొట్టమొదట గట్టిశ్రద్ధ వహించినంగాని మన పూనిక తుదముట్టదు. వచ్చెడియాదివార మిందుల కేదేని సదుపాయముఁ గావించి మోజింతము.

సంశ:—(తనలో) ఇంతటినుండి వల్లకాళ్ళలోనికిఁ బో యి యుపన్యసించినారు కారని యుపన్యాసములలో వ్యంగ్యము గాఁ దిట్టుచుండును గాఁబోలును! ఉన్న దున్నట్టుంచక యిదియొ కటి మొదలుపెట్టినాఁడు. తుద కిది "గజశ్రద్ధయు" అందుకును నిందుకును చెడి యుభయభ్రష్టతయు నుపరిసన్న్యాసమును అగు నేమో కదా! కానిమ్ము చూతము. "యద్భావి తద్భవత్యేవ" మనకుఁ జింత యెందులకు? (ప్రకాశము) చిత్తము. వీరే విద్యా ధరులు వీరిఁగూర్చి యనుగ్రహింపుఁడు.

ఉప:—ఓహో! మీపేరు కడు నిరర్థకముగా నున్నదే! భూలోకమున నిప్పటిసంస్కృతపండితులవలెనే మీ రిక్కడఁ గడు వ్యర్థనామధేయులుగాఁ దోఁచుచున్నారు. మీ కీవిద్యాధర నామ మెందుకు? మీ రేవిద్యయందు సమర్థులు? జ్ఞానమునకుఁ గొఱగానివిద్య యేమివిద్య? మీవలన లోకమున కేమియుపకా ర మున్నది? ఏవో మీకుఁ గొంచెము శృంగారశాస్త్రములు వచ్చియుండునేమో? అంతమాత్రమున మీ కీపేరు తగదు. ముందు మీ రీపేరు దీసికొనినంగాని సంఘమునఁ జేరఁ దగరు.

విద్యా:—చిత్తము.

ఉప—చిత్త మని తల యూఁచినంతమాత్రమునఁ గా దు. త్వరలో నట్టియుద్యమము నొనరింపుఁడు. మీకుఁ గొంత మంది మాయుపన్యాసములు పిచ్చిగా నుండు నని బోధింతురు. అయ్యవి విని చెడిపోకుఁడు.

సంశ:—అయ్యా! వీరే యక్షులు వీరు మహైశ్వర్య సంపన్నులు.

ఉప:—ఓహో! వీరివలననే మనలోకమునకు గొప్ప ముప్పు మూడుచున్నది ఇందులో నూటికిం దొంబదులు వేశ్యా కాముకులే. మనలోకములోని రంభ వీరిరాజగు కుబేరునికోడలే కదా! ఇట్టి యుంపుడుకత్తెలకు వీరిసిరులు వ్యయ మగుచున్నవి. ఆపైని పానము, జూదము వీరికి సహజములు. వీరి కాయూయీ దుర్వృత్తులు నశింపవలెను.

యక్షు:—చిత్తము.

ఉప:—వట్టిచిత్తములు ఫలకారులు గావు. ధన మున్నంత కాలము మీ కీదురాచారములు మానవు. ముందు మీ ధన మంతయును భూలోకములో నిప్పుడు జరుగుచున్న స్త్రీపునఃపరి ణయములు చేసికొన్న నిరాధారులగు దంపతుల కుపచరించునట్లు ధారవోసి యాపిమ్మట నీసంఘములోఁ జేరుఁడు. లేనిచో వేళ్లు పాఱియున్న భోగేచ్ఛలు మీకు సుఖసుఖాలఁ బోనేరవు.

సంశ:—అయ్యా! వీరే కిన్నరులు. వీరివిషయమై కరు ణింపుఁడు.

ఉప:—ఓహో! వీరిపేరు కడుసార్థకముగా నున్నయది. వీరా! వీరేదో వారిలోవారు తలలూఁపుకొనుచు నొకరిచేతు లలో నొకరు తాళములు వైచుకొనుచు, పరధ్యానముగాఁ గూర్చుండుటయేకాని, యుపన్యాసమును విన్నట్టుతోఁచదు. వీరిని బాగుచేయుట కడుదుస్తరముగాఁ దోఁచుచున్నయది. అయినను;

పరోపకారచింతతోఁ బాటుపడువా రూరకుండఁ గూడదు. కనుక ముందుగా వీరికి గుఱ్ఱపుమూతులు మార్పవలసియున్నది. దానికై ముందు తగినయత్న మొనరింపవలయును.

సంశ:—దీని కేమిసాధనము గావించెదరు?

ఉప:—ఓహో! అనేకసాధనము లున్నయవి. వెనుక మనము విష్ణుమూర్తికి తలకాయ యెగిరిపోయినప్పుడు గుఱ్ఱపుశిరము నతుకుటయేని యెఱుఁగుదురా? ఈశ్వరుఁడు తగుసహాయ మొనర్చి "నవీనయూళ్ళె పట్టణము"తై నట్లు మన కోరికల సిద్ధింపఁజేసి జగదుపకార మొనరింప నెంచెడుఁగాక!

సంశ:—అయ్యా! యింకను ఈదేవయోనివిశేషులలోఁ గొందఱు మిగిలియున్నారు. వీరిగతి యోజింపుఁడు.

ఉప:—ఓహో! ఇట్లు ప్రత్యేకముగా బోధించుట కడు దుస్తరము. కనుక నిఁక నెల్లరకును ననుకూలించు తెఱఁగున పనున్యసించెదను. అందుఁ జిరపరిచితపూర్వాచారపరాయణతా దోషనశమ్మున దొరలుచుండెడి విరుద్ధమ్ములువదలి యాత్మవేదానుసారమ్ముగాఁ జెప్పుపద్ధతులే గ్రహింపుఁడు. అందులో శబ్దదోషములు బొత్తిగాఁ బాటింపకుఁడు. సారాంశములు మాత్రము గ్రహింపుఁడు. మనము నానాకారణములవలన నీశ్వరు డున్నాఁడనియును, పరలోకమున్నదనియును, పాపశిక్షణ పుణ్యభక్షణము లున్నవనియును పూర్వులవలెనే యొప్పుకొందము. జన్మాంతర విగ్రహారాధనాదిసంగతులు త్యజింపవలయును. వానియందలి దోషములంగూర్చి కొన్నిపెద్దపెద్దపుస్తకములు భూలోకములో

బయలువెడలియే యున్నవి. ఇఁక మన మెంతసేపు చర్చించినను జాతిమతద్వేషములను గుఱించిముఖ్యముగాముచ్చటింపవలెను. జాతివిషయమునఁ బశుపక్ష్యాదులఁగూడ మనలోఁ గలుపు కొనుటకు యత్నింపవలసినదే కాని యింకను అంతనాగరికత మనకు రాలేదు. కనుక నిప్పటి కంతవఱకును పోక తగుమాత్రము నీ సంస్కరణమునకు విషయముగాఁ జేసికొందము. అట్లని యీ విషయమైబొత్తిగాఁ జర్చింపఁదగ దని నాయభిప్రాయము కాదు. కొంచెము మధ్యమధ్య నావిషయముకూడ నలుగుచుండఁదగినదే. మరణములు మనలో లేవు కనుక విధవావివాహములును, వృద్ధత్వాదికము లేకపోవుటచే నతిబాల్యవివాహములును మనకంత చర్చింపవలసిన విషయములు కావని మీలోఁ గొందఱు శంకింపవచ్చును. వాదసౌకర్యార్థము క్షణకాలము మీవాదము నొప్పుకొన్నను యంత యుక్తిసహము కాదు. మన మేయే దుఃఖము లియ్యేడ లేవని యుప్పొంగుచున్నామో వానిలోఁ గొన్నిటిని భూలోకములో బుద్ధిమదగ్రేసరులు వారియాత్మవేద సాహాయ్యమునఁ గనిపెట్టియున్నారు. దానిలో నొకటి యుదాహరించుచున్నాను. కాని యిద్యది మిక్కిలి జుగుప్సాకర మగుటచే నంత సభ్యమైనసంగతి కాదు. కాకున్నను వైద్యులకు గోప్యము లేనివదువున దురాచారరోగపీడితులగు జనుల నుద్ధరించువారలకుఁగూడ వచింపరానివిషయ ముండఁగూడదు కదా ! మిత్రులారా! మనయువజ్ఞతలు మన మించుకయు నెఱుంగక విజ్ఞపీఁగుచుఁ జావులేదనియు ముదిమి లేదనియుఁ గేవలశబ్దశాస్త్ర

వేత్తలగువారు ముఖస్తుతికై ప్రయోగించెడియమర్త్య త్రిదశ నిర్జరాది శబ్దములు ఘృతకోశము (నేతిబీరకాయ)లని తెలియక రెండు తెఱుంగనివిధమున నుప్పొంగుచున్నారము. ఇత్యాది నిక్కమే యైనచో నిందులోఁ గొన్నిటికిఁగాని లేక ప్రధానమగు మృత్యుబాధకే కాని హేతువని చెప్పఁదగు సుఖవ్యాధి మనస్వర్గమున నేల యుండవలెను? అది యెవరికో కాదు. కొన్ని సంవత్సరములక్రిందట నొకసోమయాజులకుఁ దటస్థించినదఁట! దానికీరంభాసంభోగమేకదా! కారణము. ఈసంగతి భూలోకములోని కొన్నిపుస్తకములవలన వెల్లడి యగుచున్నది. ఇప్పుడేని మీ సంశయము నివర్తించినదా? ఇట్టిఘోరకృత్యములు మనము కనిపెట్టక యడఁచివేయుట తగునా? తోడిభూలోకమునేనిఁ జూచి తెలివి తెచ్చుకొనవలదే! మనంతటఁ గనిపెట్టనేరకున్నను కనిపెట్టి చెప్పినప్పుడేని దురాచారములను దిద్దుకొనుటయనర్హమా? కావున మనకు జననమరణాదికము మనుష్యులతోపాటుగను, ఆహారాద్యాసక్తి పశువులతోపాటుగను నుండుట నిస్సంశయమే కదా! కనుక మన కీకవృథాజాతిమతాది వైషమ్యములతో నేమియవసరము? ఇది పరిత్యజించిననేగాని మనకు మహోన్నత స్థితి గలుగనేరదు. ఇఁక నొకటి, వివాహములలో వావివరుసలు గూడ మొట్టమొదట భగవత్సృష్టిలో నున్నట్లు ప్రమాణమేదియును లేదు. ఇదియును, పిదప నాయాఋషిహతకులే కల్పించినారనుట నిశ్చయమే. ఎవరో యెందులకు? మన తాతగారేయీ విషయమును కూఁతురైన సరస్వతిం బెండ్లియాడి సూచించియు

న్నారు. లోకానుగ్రహార్థము కాక అయ్యనఘాత్ముఁ డీదియకా
ర్యకరణమే యైనచో నెందుల కాచరించెడిని? అనను; ఇప్పు డ
య్యది యాచారములో లేదని కొందఱుశిష్టాచారపరాయణులు
వాదింపవచ్చును. అదియును సూక్ష్మబుద్ధులకుఁ బొడకట్టు
చునేయున్నది. ఆయజునికుటుంబములోనివే అయి యిప్పటికిని
అదేపేరున వాడఁబడెడిమేఁకలలో నీయాచారము పూర్తిగాఁగాన
వచ్చుచున్నయది. ఆలోచింపఁగా బ్రహ్మసమ్మతించిన యీయా
చారమును, ఇటీవల స్వార్థపరు లేకారణముచేతనో యడఁచి
వేసియుందురు. లేకున్న రజకాదినీచవర్ణములలో స్త్రీపునర్వివా
హాశేషమువలెనే యీసంగతి మేఁకలలో నెందులకు నిలిచి
యుండవలెను? అంతకన్న దీనికి బల మెక్కుడగాఁ గూడ నున్న
దనుటకు సందియము లేదు. బ్రహ్మకును మేఁకలకును నెక్కుడు
సంబంధ మేకశబ్దముచే వాడఁబడుటకూడ మనము చూచుకో
వలెను. ఇదిగాక ; రజకాదులవలె నియ్యవి పూర్వాచారపరా
యణులమతమునఁగూడ నపవిత్రములు కావు. యజ్ఞములలో
దీనికన్నఁ బవిత్రమైనజంతువు లేదని యంగీకరించియున్నారు.
ఇంతకన్న మీకుఁ బ్రబల దృష్టాంత మేమికావలయును? ఇక్క
డికి జాతిమతాదిభేదముతో పాటు వావివరుసలుగూడ ననవసర
ములని తేలినదికదా! ఇఁక ద్రౌపదిచరిత్రముంబట్టి చూడ నొక
స్త్రీకి విధివిహితముగా నైదుగురే కాక, యుద్యోగాదిపర్వ
ములలోనికొన్ని సంగతులంబట్టి చూడఁగా నాఱుగురుభర్తలు
కూడ నుండవచ్చు నని పొడకట్టుచున్నది. "శ్లో. పంచ మే పత

యు స్సంతి మహ్యాం షష్ఠోఽపి రోచతే *" అను ద్రౌపదీవాక్య
ముచే స్త్రీ లందుల కంగీకరించుటకూడ సూచించుచున్నది.
ఇట్టిసదాచారము నేకారణమునవో స్వార్థపరులు రూపుమాపి
యుందురు. సత్యవతీవిషయమును, కుంతీచారిత్రమును పరికించి
నచో నొకకొమరునిం గనునటకును కన్యాత్వమునకు భంగము
లేదని తెలుచున్నది. ఊరక వ్యభిచరించుట తప్పుగాని తక్కినది
దోషము కాదని మనస్సాక్షికి వచ్చుచున్నది. అందులకుఁ
బూర్వగ్రంథములును మహాపతివ్రతలును నంగీకరించుచున్నారు.
ఆ యూసంతానముల భాగముల విషయమై ధర్మశాస్త్రములు
గూడ నుండుటచేఁ బెద్దలసమ్మతికూడ నిర్వివాదమే. ఇంత యేలా?
పర్యాయముగా ననేకభర్తలను వరించుటకుఁ ద్రిలోక పావని
యని పూర్వు లొప్పినగంగయే ఘోషించుచున్నది. ఆపెకు
శివుడు, సముద్రుఁడు, శంతనుఁడు ఇందఱు భర్తలుకదా! ఓహో!
ఈశ్వరా! పొరపాటున పూర్వాచారపరాయణు లొనరించిన
కట్టుకథలు నీయెదుట నేకరువు పెట్టుచున్నాను. ఇదిగాక యూత్మ
వేదైకశరణునకు నా కీగాథలవలన నేమిప్రయోజనము? ఏది
యెట్లైనను స్త్రీలును పురుషులును యథేచ్ఛముగా వివాహము
చేసికొనుట కభ్యంతరము లేదని యుక్తికి వచ్చుచున్నది. ఇది
యిట్లుండ సర్వలోకములలోను సుమారు ముప్పదివత్సరముల
క్రిందటి లెక్కఁబట్టి చూడఁగా స్త్రీలసంఖ్యకన్నఁ బురుషుల

---

* నాకైదుగురు భర్తలు కలరు. ఇంకను ఆఱవభర్తగూడ నుండినచో బాగుగా నుండు నని తోఁచుచున్నది.

సంఖ్య యెక్కుడుగాఁ గనుపట్టుచున్నది. దానింబట్టి పురుషు లనేకులు వివాహములు కాక చిక్కుపడుచుందురు. అందులకై కొన్ని లోకములలో విశ్వస్త్రీవివాహము లేర్పఱచుచున్నారు కదా! అట్లుండఁగను అనఁగా మిక్కిలి వృద్ధులగు పురుషులు మిక్కిలి వృద్ధలగు నంగనలన్ గట్టికొన్నను మఱికొందఱు పురు షులు మిగులక మానరు. "అంత వృద్ధులకు వివాహ మెందుల" కని మీకు శంకింప నవకాశము గలుగవచ్చును. వివాహము కేవల భోగప్రధానమే కాదు గనుక మీ రంత శ్రమపడి శంకింప నవసరము లేదు. కనుక నెల్లరకును వివాహము ముఖ్య మని తేలినది. ఇఁక మిగిలినపురుషులగతి చూడవలసియున్నది. ఆయుపాయము బాలురకుఁగూడ సుగమనే. అయినను; కొంత వివరించుచున్నాను. పశుజాతిలో నొకతెగ యగు నేనుఁగులలో విచారించినచో ననేకలక్షలకరిణుల కొకటే కరి నాథుఁడుగా నున్నట్లు భాగవతము విస్పష్టముగా నుడువుచున్నది, కాని; అట్టి పురాణవాక్యములు నమ్మఁతిమేని "ముప్పు మూఁడు తెన్ను లును; అప్పు ఆఱు తెన్నులును" అగును, కావున మన మవి విశ్వసింప వలనుపడదు. కావున నిక నునుభవముంబట్టి చూతము. తక్కిన జాతులలో నెట్లున్నను; ఆవులలో మాత్రము విశేష సంఖ్యగల మందల కొకటే యాఁబోతు భర్తగా నుండుట భూలోకమునఁ బ్రతిగ్రామమునను సామాన్యముగాఁ జూడఁ బడును. మొత్తముమీఁద నాజాతిలో వృషభములును, ఆవులును నించుమించుగా సరిగానే వృద్ధిచెందుచున్నను; ఎద్దులను కార

కొంతరముచే హాలికులు స్వార్థపరత్వముచే బుంస్త్వాతూన్య ములుగా నొనర్చుచున్నారు. ఆహా! ఈజనులమూర్ఖత కేమన వచ్చును? ఇయ్యది నిర్బంధవైధవ్యముకంటె నూఱురెట్లు నన్ను తలపాటు చెందించుచున్నది. కానిండు; చిరకాలప్రాప్తమైన యీదురాచారము లింతలో నడుగంటవు. సమాజములు ప్రబలినకాలఁదిని పశుజాతిలోఁగూడఁ గొన్ని యిందులకుఁ బూను కొని కొంత పని చేసినచో నడుగంటవచ్చును. "పశువులకు మన వలె వివేక మెన్నటికిని కలుగదు. వానికి సమజములే కాని సమాజము లెట్టులు తటస్థించును?"అని మీరు శంకింపనచ్చును. భారతములో మృగము లన్నియుం గలసి ధర్మరాజాదులకోఁ దమ దురవస్థ నేదోవిధమున విన్నవించుకొన్న ట్లున్నది. చూ మఁడు. పశుప్రాయులకు విద్యవలనఁ దెలివి గలిగినప్పుడు పశువు లకుమాత్రము గలుగ దని మన మెట్లూహింపఁగలము? అది గాక గోశబ్దమునకు గోవును, వాక్కును గూడ నర్థము. దానం బట్టి చూచిన నుభయులకును కడు దగ్గఱ కనుక పశ్వాదులకు విద్యవచ్చుట సుకరమే. ఇంకను పశువులు మనుష్యులవలె సంచ రించుట భూలోకమునఁ గొన్నివినోదములలో ననఁగా "సర్కస్ కంపెనీ"లలోఁ జూడవచ్చును. ఇఁక, ప్రకృతమునకువత్తము. గో జాతిలో స్త్రీజాతి మనలో నొకపురుషుఁ డనేక స్త్రీలను వివా హమాడినట్లే లెక్కకురాని యావు లొకటే యాఁబోతును వరించుచున్నవి. లేదా! యీయాచారము మఱియొకప్పు స్త్రీ లొకభోగపురుషుని నెందఱెందఱో వరించినట్లైనను నుండవచ్చును.

జీవ మంతయు నొక్కటే కనుక నా జంతువుల దుస్థితిఁగూడ మాన్పఁ
బ్రయత్నింపవలసినదే. కొంద"ఱిది సహజము గనుక మనమార్పు
నకు నలవడ" దని వాదింపవత్తురు. వారి నట్లే సంతోషింపనిచ్చి
చేతనైనంతవఱకు మనము యత్నమునే చేయుచుందుము. శ్లో.
యత్నే కృతే యది న సిద్ధ్యతి కోఽత్ర దోషః.* " కనుక నెందు
లకేని యత్న మావశ్యకము. ఇప్పుడే మనలోకముకన్న నాగరి
కత భూలోకమున నెక్కుడుగా నున్నదని చెప్పియే యున్నాను.
ఇప్పుడు నేను చెప్పినవిషయ మాలోకమునకే యెక్కుడుపకారక
మైనది. వారిద్దానిని గుఱించి యింతవఱకుఁ గనిపెట్టినట్లు
తోఁచదు. కావున మన కీస్వర్గలోకసంస్కరణభారము కొంత
యైనఁ దగ్గినపిదప నే కామరూపమునో ధరించి మనుష్యులలోఁ
జేరి వారికీ యుపాయము చెప్పెదను. ఓహో! ఎంత పొరఁబడి
తిని! ఈకామరూపములవలన ననేకదోషములు గలుగుచున్న
వని బుద్ధిమదగ్రేసరులగు సంస్కర్తలు నిర్వచించియున్నారు.
కనుక నింతకుఁబూర్వ మేమైనను; ఇఁకముందు మన మీ విష
యమును మానుకొనక తప్పదు. "శ్లో. స్వయం తరితు మక్షమః
కథ మన్యా పరాం స్తారయేత్*" అన్నట్లు మన సంస్కా
మిట్లుండ వారిసంస్కరణమునకుఁగూడ మనము తోడ్పడుట
వెఱ్ఱిగా దోఁచుచున్నది. కానిమ్ము; "శ్లో. ఉత్పన్నం తే ప్రలీ

* ప్రయత్నించినపైని సిద్ధింపనిచో తప్పేమి?

* తాను తరింపలేనివాఁడొరుల నెట్లు తరింపఁజేయఁగలఁడు?

యంతే దరిద్రాణాం మనోరథాః*" మాటల కే మభ్యంతరము? కొని తేవలయునా? ఇఁక నసుపయుక్తాంశమైనను శేషము పూరించుచున్నాను. ఆమిగిలినపురుషులకును, ఈయావులకును సంబంధబాంధవ్యములు కలిపినచోఁ బురుషు లందఱును గృహస్థులుగా నుండవచ్చును. "గోబ్రాహ్మణేభ్యః" అని యుండుటవలన నందులో గోవులకును బ్రాహ్మణులకును మఱియుం జక్కఁగ గలియును. ఈవిజాతివివాహమునకై మీకుఁ గొన్నినిదర్శనము లిచ్చుచున్నాను. రావిచెట్టులకును వేపచెట్లకును పూర్వాచారపరాయణులు వివాహము లొనర్చుచున్నారుకదా! ఇఁక నెల్లరును మఱియొకజాతిచెట్టులో వేరొకజాతికొమ్మను చేర్చి యంటుకట్టుచున్నారు. కొమ్మనుబట్టియే కాయలు దిగుచున్నవి. ఇమ్యేడఁగూడ కొమ్మనుబట్టి దూడలే పుట్టును గాని మనుష్యాదులుమాత్రము పుట్టరు. సాధారణముగా సంతతి క్షేత్రము ననుసరించుట యనాదిగాఁ బ్రసిద్ధము. "ఏది యెట్లైనను భిన్నజాతులకుఁ బొసఁగ" దని మీరనవత్తురేమో? అట్లయిన సంస్కారణమే కుదురదు. బ్రాహ్మణత్వ శూద్రత్వ చండాలత్వాదులు భిన్నజాతులు కావా? వారల కిప్పుడో యిఁకనో భూలోకమున నన్యోన్య వివాహములు కానున్నవి. ఇఁక ముందుమా టటుండుఁడు. పూర్వము కాలేదా? పరాశరులు పుట్టలేదా? పశుపక్ష్యాదులకును మానవులకునుగూడ నిర్వివాదాంశమే యనుట కుదాహరణము లెన్ని లేవు? ఇదివరలో నిచ్చిన మహిషాసురుఁ

* దరిద్రులకు మనోరథము (కోరిక) లు (సముద్రతరంగములవలెనే) పుట్టుచుఁ బోవుచు నుండును. అనఁగా నొక్కటియుఁదుదముట్టదని భావము.

డొల్లుండ శుకుఁడు చిలుక కతనఁ బుట్టినవాఁడు. ఇతఁడు సాక్షాచ్ఛుకమునకుఁ బుట్టలేదందురేమో? అశ్వినీసుతులు మొదలగు వారల నిందుల కనేకులను లక్ష్యము చూపించవచ్చును. అవాంతరజాతిభేదము లిటీవలనే కల్పితము లైనవనియును వానినే మన మిప్పుడు సంస్కరింపవలసియున్న దనియును చెప్పియేయున్నాను. ఇట్టిప్రత్యక్షప్రమాణములచే శబ్దప్రమాణములు కొట్టఁబడవా? కనుకఁ బశుపక్ష్యాదిజాతిభేదములుగూడ నానాఁటికిఁ బాటింపక సంబంధబాంధవ్యములు చేసికొందురేని విశేషైకమత్యముగల్గి యేలోకమేనియు మహౌన్నత్యమును బొందునని మాయభిప్రాయము. ఇట్టిసుగమములగు మార్గము లన్నియు శాస్త్రకర్తల మని పేరుపెట్టుకొన్న స్వార్థపరులు నానాఁటికిఁ జెడఁగొట్టియుందురు. ఈవిషయమును కొంత యప్రస్తుతమే యయినను బొత్తిగా ననవసర మని మీరు నిరసింపరని యెంచి కొండొక నాకుఁ దెలిసినంతలో వివరించుచున్నాను. ఇందులకు మొట్టమొదటివి వేదములు. అవి నాలుగు. ఋగ్యజుస్సామాథర్వణము లని వానికి నామములు. కొందఱు మూఁడని యందురుగాని; అది పూర్వాచారపరాయణులు త్రయీశబ్దమును సాధించుటకు బొంకుకుయుక్తి. ఆనాలిగింటికిని ఆగమము లని పేరొకటి యున్నది. దీనింబట్టి చూడుఁడు. ఆగమ మనఁగా వృక్షము. అవి చదువుకొన్నవాఁడు చెట్టువలె జడుఁడగు నని తేలుచున్నది. ఇఁకను తదంగములు——

"శ్లో. శిక్షా వ్యాకరణం ఛందో నిరుక్తం జ్యోతిషం తథా,
కల్పశ్చేతి షడంగాని వేదస్యాహు ర్మనీషిణః*"

ఈయాఱంగములలోనను మొదటిది శిక్ష కదా! ఇది చదువుకొన్నవానికిఁ బరలోకమునఁ బరమాత్ముఁడు శిక్షవిధించు నని తేలుచున్నది. ఇఁక వ్యాకరణము. దీనిగతి బొత్తిగా నఘోరముగా నున్నది. దీనిం జదువుకొన్నవా రెందులకును కొఱగారనియు లోకోపకార మ్మొండ స్వవిషయములో ననఁగా రహస్యపు టుత్తరములుగూడ వ్రాసికొననేరక యొకులచే వ్రాయించికొనుటయేకాక దానిపై వ్రాలుసయితము చేయనేరక తుదకు 'నిశానీ' పెట్టింతురని యనేకులు వ్రాసియున్నారు. కనుక నేను దిరిగియు వక్కాణింపవలసినది లేదు. దీనికనేకులు పూర్వులు కర్తలుగా నున్నను విపులముగా నేకత్ర సర్వమును జేర్చి రచించినవాఁడు పాణిని. దానిపై లెక్కకు మీఱిన వ్యాఖ్యానము లున్నవి. ఈపాణినింగూర్చి క్రొత్తగా నేను నిందించితి నను కొనకుండుటకై పూర్వులు రచించినవే రెండుశ్లోకము లుదాహరించుచున్నాఁడను—

శ్లో. కాచం మణిం కాంచన మేకసూత్రే
గ్రథ్నంతి నార్యః కథ మత్ర చిత్రమ్,

---

* శిక్ష, వ్యాకరణము, ఛందస్సు, నిరుక్తము, జ్యోతిషము, కల్పము, అని విద్వాంసులు వేదమున కాఱంగములు చెప్పుదురు.

అశేషవిద్యాణిని రేకసూత్రే
శ్వానం యువానం మఘవాన మూచే.*"

"శ్లో. నపుంసక మితి జ్ఞాత్వా ప్రియాయై ప్రేషితం మనః,
తత్తు తత్రైవ రమతే హతాః పాణినినా వయమ్.।"

ఈరెండుశ్లోకములంబట్టి యితని కౌచితి తెలియదనియు సమయజ్ఞుఁడు కాఁడనియును పైపెచ్చు మోసమే వృత్తి యని యును విస్పష్ట మగుచున్నది. ఇతనిపేరు సాధించుటకే యెన్నో సూత్రములు కావలయును. దానింబట్టిం చేదస్తు మధిక మని కూడ నొప్పుకొని తీరవలెను. భూలోకమునఁ బూర్వాచారపరా యణులు తప్ప సులభశ్రైలిని జగదుపకారమొనరించు కవిశేఖరు లెవ్వరును నితసశాస్త్ర మంగీకరింపరు. మొదటను కర్తకే యిన్నియాక్షేపణ లున్నపు డితనిశాస్త్రము నభ్యసించినవారు లోకమున కేమిపనికివత్తురు? కేవలమూర్ఖులవలన నుపయోగ మంత లేకున్నను; అపకారముగూడ విశేషించి యుండదు. ఇట్టి వారో! లేనిపోనిసంగతులు బోధించి జగము పాడుచేసి యెన్న

---

* స్త్రీలు పూసలను, మణులను, బంగారును, ఒకేసూత్ర (దార) మందు కూర్చుచుందురు. ఇదియొక చిత్రమైన సంగతిగాదు. సర్వమును దెలిసిన పాణి నియే ఒకసూత్రమునందు కుక్కను, పడుచువానిని, ఇంద్రుని కూర్చియున్నాఁడు. "శ్వా-శ్వ యువ మఘోనా మతద్ధితే" అని పాణిన్యాచార్యులవారు చెప్పిన వ్యాక రణ సూత్రము.

। మనశ్శబ్దము నపుంసక మని తెలిసికొని నేను నాప్రియురాలియొద్దకుఁ బంపితిమి. అదియో ఆప్రియురాలియొద్దనే రమించుచుండెను. అక్కటా। మేము పాణినిచే వంచింపఁబడితిమి।

టికిని మహోన్నతదశ నందనీయరు. ఇంతటితో మీకు వ్యాక రణమువలని యుపయోగము తెలిసియుండవచ్చును. ఇదిగాక “వ్యాకరణ” అనుపదములో “ రణ ” అని యున్నది. దానికి యుద్ధ మర్థము. అనఁగా వీసు పోట్లాడుటకుఁ దప్ప నెందులకును పనికిరా రని తేలుచున్నది. ఇఁక మూఁడవది ఛందస్సు. దీని యనుపయుక్తి మీకుఁ ద్వరలోనే బోధపడవచ్చును. ఛాందసు లనుపేరు మీ రెఱుంగనియది కాదు. దాని కున్నగౌరవము నేను వర్ణింపనక్కఱలేదు కదా ! ఇది చదువుకొన్నవారికే యీ బిరుదము కలిగెడిని. కొందఱు “ఆఛందశ్శబ్దమునకు వేద మర్థ” మని వాదింపవత్తురేమో ? అది మాకు మఱియును సమ్మతము. అంగిగతియే యట్లున్నచో నిఁక నంగముగతి యనుకూల మెట్లగును! ఇఁక నిరుక్తము. ఇది తనపేరుచేతనే విశ్వాస్యముగాఁ దోఁచదు. చెప్పఁబడని దని కదా ! యర్థము. చెప్పఁబడనిశబ్ద మప్రసిద్ధము. దీనిం జదువువారు పాడగుట కేమి సందియము? “నిరుక్తశబ్దమునకు నిర్వచనము చేయఁబడిన”దని యర్థము చెప్పుదురేమో? అది మే మొప్పుకొనము, ఇఁకజ్యోతిషము. ఇది మఱియును విశ్వసింపఁదగినదికాదు. పరమవంచకుఁడగుమనబృహస్పతిగూడ నిందులోనొక గ్రహము. ఇతనిశిష్యుఁడును పద్దకుఁడునునగు చంద్రుఁ డొక గ్రహమఁట ! వీరిరువురకును గొమరుఁడగు బుధుఁ డొక గ్రహము. పైనుదాహరించిన బృహస్పతికి శత్రువగు రాక్షసగురువు శుక్రుఁ డొక గ్రహము. కుజుఁ డొకగ్రహము. సూర్యుఁ డొకగ్రహము. ఇతనిపుత్త్రుఁడు

శని యొకగ్రహము. మఱియును రాహుకేతువులుగూడ గ్రహము లనియే మనవారు చెప్పుచున్నారు. వీనిలో కొందఱు కొందరికి మిత్రులును, మఱికొందఱు మఱికొందఱికి శత్రులును, మఱికొందఱు మఱికొందరికి సములు నని చెప్పియున్నారు. ఈ సంగతివలననే యీశాస్త్రము నిష్ప్రయోజన మని మీరు తెలిసికొనవచ్చును. బృహస్పతికిని జంద్రునకును వైరము మని మెఱిఁగిన దేకదా! అట్టి వీరిరువురకును నీశాస్త్రములో మైత్రి నిర్ణయించియున్నారు. ఇట్టివిరుద్ధము లనేకములున్నవి. వాని నన్నింటిని దెలుప నుంకించితినేని యెంతకాలమునకేని తెమలదు. ఇంతవఱకైనను నేను వేదాదికము నూరక దూషించుట లేదనియు, దానిసార మంతయు గ్రహించినవాఁడనే యనియు మీమదికి వచ్చుట కుపన్యసించితిని. ఇఁక కల్పము. ఇది లోకములో వాడఁబడుకల్పములనంటిదే. కొంద ఱిది యుట్టిది కాదని వాదింతురేమో? పోనిండు "కల్ప" అని తెనుఁగు దేశములో నంటచెఱుకుమొదలైనకట్టెలకు వాడుదురు. అనఁగా శుద్ధశుష్క-మయిన దని తేలుచున్నది. ఆపేరు దీనికి దానింబట్టియే వచ్చిన దని తోఁచుచున్నది. ద్రౌపదిచరిత్రముంబట్టి కాఁబోలును! ఆదేశములో నా అక్షరములకు మించని తెలుఁగుపదమును సంస్కృతపదముతో సమాసము చేయుచున్నారు. ఇట్టి వనేకములు చూపవచ్చును. అట్టిసంబంధములు భాషలకుఁబరస్పరము నానాకారణములంబట్టి యుండవచ్చును. ఇట్టివి సూక్ష్మబుద్ధులు

గాని గుఱితింపఁజాలరు. అందుల కాత్మవేదము ముఖ్యము, ఇఁక షడ్దర్శనములఁగూర్చి యించుక చర్చింతము.——

“శ్లో. పాణినే ర్జైమినే శ్చైవ వ్యాసస్య కపిలస్య చ,
కణాదస్యాక్షపాదస్య దర్శనాని షడేవ హి.* ”

ఇందులో మొదటిదగు వ్యాకరణ మంగములలో విచారింపఁబడినదే కదా! జైమిని చెప్పినది పూర్వమీమాంస. ఇదియే మనకు నుడికియు నుడుకని యుచ్ఛిష్టప్రమేయము లాహారముగా గల్పించిన పిచ్చిశాస్త్రము. ఇఁక దీనిసమనుఁబయు కృతమీఁదే తెలుసుకొనఁగలరు. కపిలుఁడు చెప్పినది సాంఖ్యము. దీని పేరుంబట్టి చూతము. ఇది చదువుకొన్నవారలకు లెక్కలలో జ్ఞాన పన్నెండ సంకలనము చేయుశక్తియైనను గలుగదు. కొందఱుసాంఖ్య మను పేరునకు మఱియొకయర్థము చెప్పి సాధింపవచ్చునేమో? అట్టికుకల్పనలకు మనపండితులు పుట్టినయుండ్లే కనుక నేమవి విశ్వసించి పాడగుట కొప్పుకొనము. ఇంతకుఁ బూర్వమే వ్యాసులు రచించిన యుత్తరమీమాంసమునుగూర్చి చెప్పవలసి యున్నది గాని; అంతకన్న నీసాంఖ్యసిద్ధాంతమే నామదికి నచ్చినదని తెల్పుటకుముందు దీనినే యెత్తుకొన్నాఁడను. ఈసాంఖ్యకర్తయగు కపిలమహామునినివలెనే యీవ్యా

* పాణిన్యాచార్యులవారు చేసిన వ్యాకరణము, జైమిన్యాచార్యులవారు చేసిన పూర్వమీమాంస, వ్యాసభగవానులవారు రచించిన ఉత్తరమీమాంస, కణాదమహాముని యొనర్చిన వైశేషికము, గౌతముఁడుచేసిన న్యాయశాస్త్రము, కపిలుఁడు చేసిన సాంఖ్యశాస్త్రము అను ఆఱింటికిని దర్శనము లనిపేరు.

సులనుగూడ నారాయణావతార మని చెప్పుదురు. అది యంత విశ్వసనీయము కాదు. అందులకు భూలోకమునఁ గొప్పవాడు బుద్ధిమదగ్రేసరు లెవ్వరును నంగీకరించుటలేదు. దానికిఁ గారణము లేకపోలేదు. ఆ యొప్పునివారిలోఁ గొందఱు వ్యాసులు రచించిన గ్రంథములకన్న నెక్కుడు సులభశైలిని నంతకన్న ననేకగ్రంథములు రచింపఁగలిగినవారే కాని సామాన్యులు గారు. వారికి "వ్యాసులే నారాయణుఁడైనచో "కోహం రండే!" అన్నట్లు మన మెవరమై యుందుమో?" అను సంశయము కలిగి యుని తీరక తుదకు సర్వమును నోటకూరకట్ల క్రిందఁ గట్టి రని మన మూహింపవలసియున్నది. అదియును నాకు యుక్తాయుక్తము గానే కనుపట్టినది. ఈయసమతమునవలననే అద్వైతులు "అహం బ్రహ్మ"కై "యం బ్రహ్మల"కన్న నుపాడగుచున్నారు. ఈయన వ్రాసినవే అష్టాదశపురాణములు. కాని యిన్నిటికిని కర్త యొకఁడా? అనేకులా? అనికూడ ననేకులు సంశయించుచున్నారు. మఱియు భారతముకూడ నీయనరచించినదే. ఇఁక మఱికొంద ఱుపపురాణములు పదునెనిమిదియు ననేకస్మృతులును వ్రాసియున్నారు. వాని నన్నిటిని దోషములు చూపించి నిందించుటకన్న మీరు పఠింపవల దని చెప్పుట సుఖ మని మా యభిప్రాయము. ఇఁక రామాయణ మని యొకటి యున్నది. అది యాదికావ్య మని మనవారియభిప్రాయము. అదియును నానారసములఁ బూరింపఁబడి యున్నను; అక్కడక్కడ నిష్ఠటీమనమతమున బొత్తిగా హేయ మనియు లోకాపకారక మనియుఁ జెప్పఁదగినశృంగార

రసమును ప్రకటించుచున్నది. దీనింబట్టియే కాఁబోలు! సంస్కృతకవులేమి, భాషాకవులేమి తమగ్రంథము లెల్ల శృంగారరసమయములుగాఁ జేసియున్నారు. కాని; ప్రపంచము చేసికొన్న యదృష్టము నేఁటికిఁ బండి అట్టిదుష్కావ్యములవలనఁ బ్రయోజనము లేదని కనిపెట్టి మంచిగ్రంథములను సులభశైలిలో వ్రాయఁదగుమహానుభావు లవతరించి పరమోపకారము చేయుచున్నారు. కావ్యలక్షణ మని చెప్పినవారుగూడ "సాలంకారా" అని దానిలోఁ జేర్చినారు కాని; నే మది యంగీకరింపము. మా మతమునఁ గావ్య మెట్లుండవలయు ననఁగా పూర్వాచారపరాయణయగు శుద్ధవైదికవితంతువుం బురణించుచుండవలెను. అట్లని పూర్వాచారము లన్నియును దానినిండఁ గ్రుచ్చి యెత్తవలయు నని మా యభిప్రాయము కాదు. శృంగారమును, అలంకారములును దానిలో నుండఁగూడదు. శృంగారకావ్యములు చదివినవిద్యార్థులు పాడు గాక మానరు. కనుక నే మిట్లు లక్షణపరిష్కార మొనరించితిమి. పూర్వులు వ్యభిచారభయమున వితంతువులను విరూపిణులఁ జేసినట్లే నేమును కావ్యముల నిట్లు మార్పఁదలంచితిమి. దీనింబట్టి "కావ్యములయందే శృంగారరసము తగ్గింపవలయునా? దాని కాలంబనములగు స్త్రీలయందుఁగూడ నది యట్లు కాఁదగినదే యగునా?" అని కొందఱు శంకింపవచ్చును. క్రమముగా నదియును గాఁదగినదే అని మా యభిప్రాయము. "అట్లయినచో వేషభాషాభూషిత లయిన యోషామణులు మనస్సునకు నకారణముగ వికార మాపాదిం

చెదరు గాన వారలందఱును సాధ్యమైనంతత్వరలో నలంకార ములమా టట్లుండ నెక్కుడు వైరూప్యమాపాదించెడి శిరోముండనముసయిత మొనర్చుకొనవలయుననియేనా మీయభిప్రాయ” మని మమ్ముఁ గొంద అడుగవచ్చును. మీ కిది విరుద్ధముగాఁ దోఁచినను నిప్పట్ల మా కది సమ్మతమే యని యొప్పుకొనుచున్నారము. “శ్లో. ఆత్మబుద్ధి స్సుఖంచైవ” అనుటవలన మా యాత్మకన్న నితరులయాత్మ మా కంత ప్రమాణము కాదు కదా! ఇకఁ బ్రకృతమునకు వత్తము. ఇంతకుఁ దేలిన సారాంశము. చదువుకొనువారల కుపయుక్తములైన గ్రంథములు పునస్సృష్టి కావలసినవే కాని మున్నున్నవి పనికిరావని తేలినది.

ఇఁక నక్షపాదుఁ డనఁగా గౌతముఁడు. ఈయనరచించినది తర్కము. మొదల నీయన కందఱవలెఁ గాక పాదమందు నేత్ర మున్న దనుటవలననే యిమ్మహానుభావుఁ డొనరించిన శాస్త్రమును నిట్టిదిగనే యుండు నని మీరు సులభముగాఁ దెలిసికొనవచ్చును. ఈవిద్య లోకోపకారకము కాదు సరికదా, పైపెచ్చు దీనిం జదివినవారు గాడిదపుట్టుక పుట్టుదురని కూడ శాపమున్నదఁట! ఇది యెంతవఱకు సత్యమైనను పునర్జన్మము నొప్పనిమనము గాడిదవలె మూర్ఖులగుదురని యైనను గ్రహింపవచ్చును. ఈ విషయమునే కణాదుఁడుకూడఁ జెప్పియుండవచ్చును; గనుక దీనితోపాటే అయ్యదియు నని యెంచి యిఁక నీ విషయము గట్టిపెట్టి మఱియొక యంశమునకు వత్తము. మొత్తమివి యన్నియును నానాఁటికిఁ గట్టుఁబాట్లను వృద్ధిచేసి

మనకొంప తీయుచున్నవి. వేయేల ? సంగీతమున కన్నికట్టుఁ బాటులేల యుండవలెను? "పల్లవి"యని మొదలువెట్టి తెగగింజు కొని వినువారి కసహ్యత గలుగఁజేయుటకన్న మహాపాతకము వేఱొకటి యుండునా ? అట్లని సంగీతమే వలదని నా యభిప్రాయము కాదు. పసులకాపరులు స్వభావసిద్ధముగాఁ బాడు పాటనా కెంతో సంతోషజనకమై యుండును. పరోపకార మొనరింపఁదలఁచుకొందుమేని ముందీ కట్టుఁబాటు లన్నివిషయముల లోనను నశింపఁజేయవలయును. తుంగమొక్కలు తీయక చేలు వృద్ధి నందవుకదా ! ఇందుల కెవరెంత ఘనుకొని యుపకారముచేసినను వారు సాక్షాత్పరాత్పరుని యనుగ్రహమునకు నాటపట్టులు కాకతీరదు. మనకు సంగీతసాహిత్యాది సారస్యము తెలియ దని కాని, లోకజ్ఞానమే లేదని కాని యెందఱెన్నివిధముల దూషించినను పట్టినపట్టు భల్లూకపుపట్టగు నట్లుగా నిలిచి లోకమునకు మహోన్నతదశ సంపాదించితీరవలయును. క్షణభంగురమైన యీ దేహము శాశ్వతమా ? కీర్తి యనశ్వరమా ? ఒకవేళ మన యమర్త్యత్వమునకే యొప్పు కొన్నను ప్రళయాంతమందేనిఁ జావకతీరదుకదా! చూడుఁడు. ఒకమహానుభావుఁడు భూలోకమున నవతరించి యుండఁగా నేదోయొకగ్రామమున నొకకుక్క యయ్యనఘాత్మునిఁ గరచె నఁట ! దానికి వెఱ్ఱియెత్తియుండుటచేతఁ గాఁబోలు నది విషమై యతనికి మరణము కలిగింప సమకట్టుడు నతఁ డద్దాని కించుకయుఁ దలఁకక పేరు శాశ్వతము కాని వేఱొండు స్థిరతరము

కాదని యెంచి తనకుండుయావద్ద్రవ్యమును ప్రపంచ మున్నంత కాల మప్పుడప్పుడు నియతముగాఁ గుక్కలను జంపువారికిఁ బారితోషిక మిచ్చుటకై యేర్పఱచి దేహము త్యజించెనఁట! ఇప్పటికిని నా యనఘాత్మునిపుణ్యకార్య మవిచ్ఛిన్నముగా జరుగుచున్నది. "శ్లో. నరః పతితకాయోఽపి యశఃకాయేన జీవతి*" అనుచొప్పున నాతఁ డిప్పటికేకాక యెప్పటికిని జీవించియుండుటకేమిసందియము! మన మనుజులమో, ఆతఁ డమరుఁడో! మీ రొక్కింత కనుగలిగి చూడుఁడు. ఇట్టి ధర్మసూక్ష్మములు కనిపెట్టలేక యనేకులు షోడశమహాదానము లని పేరుపెట్టి సొమ్మును వమ్మొనరించుచున్నారు. పోనిండు, తమకుఁ దెలియకున్నను తదేక శ్రద్ధతో యుక్తాయుక్తములు పరికించి చెప్పిన వారిమాటలు వినరు సరికదా, కుక్కను జంపినచోఁ గాశిలో గుడి కట్టినను పాపము పోదని పైఁగాఁ దమకుఁగల స్వల్పపు తెలివితో గేలిసేయ నారంభింతురు. మరియొక విషయములో గుడికట్టుటయు, విగ్రహారాధనమును యుక్తములు గనుకనా! యీ విషయమై యూపని నొప్పుట బుద్ధిమంతుల కెట్లు సమ్మతమగును? చెప్పినమాటచొప్పున నడవకుండుట మనస్వత్వమునకే కాదు, నాగరికతకుఁ బుట్టినిల్లగు భూలోకమునకును నిదియే స్థితి పట్టుచున్నది. వృథాకాలక్షేప మెందులకని సంధ్యావందనము వలదని విద్యార్థులకు బోధింప హా రాసమయమున నేదో దేహ

* మనుష్యుఁడు మృతిపొందినను కీర్తిశరీరముతో జీవించుచున్నాఁడు. అనఁగా.—కీర్తిశరీరము శాశ్వతమను భావము.

పరిశ్రమమేనిఁ జేయక పోరాని వీథులకుఁ బోయి యక్కడ నేమేమో వచింపరాని వ్యాసంగములు చేయుచున్నారఁట ! శృంగారకావ్యములు చదవవలదని యా యూహాపత్రముల పేరులు గూడ వివరించిన “నిది మానకు మఱియును సుఖు” వని యెంచి ఆ పుస్తకములనే యచ్చుపడనివానింగూడ నతి పరిశ్రమమున సంపాదించి చదువుచున్నారఁట ! ఇంతకును.—

“శ్లో. లోకే వ్యవాయామిషమద్యసేవా
జంతోస్తు నిత్యా నహి తత్ర చోదనా *”

అన్నట్లు వారివారిపరిశ్రమము వ్యర్థమై తుద కుపన్యాసకుల కపయశముగూడఁ గలుగుచున్నది. అట్లని మనమూరకుండ వలసినదని మాత్రము నా యభిప్రాయముకాదు. ఇంతకును బూర్వు లట్టి గ్రంథములు రచించి యుంచినప్పు డవి యెంత చేయవలయునో యంతయును జేసికాని యింతలో సమగంటునా? దానికే తగినంతప్రయత్నము చేయవయును. ఇదియేకాక పూర్వులు మన కెన్నివాట్లు తెచ్చిపెట్టిరో చూడుఁడు. నిద్ర కన్నఁ బరమసౌఖ్యము వేఱుండదుకదా ! అది రెప్పపాటులేక తటస్థింపదు. ఇవి రెండునుంగూడ మనవారికి లేకుండఁ జేసికొన్నారు. ఈ నిద్రాసుఖమునే మరల బ్రహ్మానందముతోఁ దామే పోల్చియున్నారు. అది యంతయు మనుష్యులపాలుచేసి

* లోకములోఁ బ్రతిజంతువునకును గ్రామ్యధర్మము, మాంసభక్షణము, మధుపానము నిత్యమే అయి యున్నవి. ఆ విషయమున చేయవలయునని ప్రేరణ అక్కఱయే లేదని భావము.

యుంతకన్న నెక్కుడగువారలమని విఱ్ఱవీఁగు మనము కన్నులు తెఱచుకొని సర్వదా బాధపడుచున్నారము. ఇది పూర్వ మెప్పుడో చోరబాధకుఁ దలఁకి మనవారభ్యసించి యుందురు. నానాఁటికదియే యొక దురాచారమై బాధించుచున్నది. దీని యథార్థమును దెలిసినవారును దెలియనివారును గూడ భూలోకములో విగ్రహారాధనవలెనే సర్వసామాన్యముగాఁ బాటించుచున్నారు. మన మందఱమును తిరుగఁబడి నిలిచి పనిచేసితిమేని యీ మహానందమును త్వరలోనే సాధింపఁగలుగుదుము. ప్రప్రథమమున నాజ్యాదిహవిస్సును భక్షించుట మానుకొనవలయును. ఆ దిక్కుమాలిన మెతుకులు దారుణమగు వేఁడిమిఁ బుట్టించి క్రమముగా పైత్యములోనికి దింపఁగా మన కీదురవస్థ తటస్థించి యుండును. మనకిక్కడ ధాన్యములు ఫలింపకుంటచే నింతలో నది మానుకొంటిమేని యన్నమునకై మొగమువాచు వలసివచ్చును. ముందు మనకు సోమరితనము వదలవలెను. మనము కానకున్నారము గాని మనవలన భూలోకములోవారు పొందుచున్న లాభ మెంతయున్నదో చూడుఁడు. స్వల్పమైన హవిస్సున కపేక్షించి మనము వర్షము గురియింప వారద్దానివలన నపారముగఁ బండించుకొని యెక్కుడు పాడిపంటలతో దులదూగుచున్నారు. ఇప్పుడు మనకు ధాన్యాదికము కావలసినచో వారెంతో మిక్కుటమైన వెలకు విక్రయింతురు. అట్టి వ్యయప్రయాసములు లేకుండ మనమేల వ్యవసాయాదికమొనరించుకొని బాగుపడఁగూడదో నాకెఱుఁగరాకున్నయది.

ఇఁక నొకటి; మన యుద్యానములలోఁ గల్పవృక్షములు తప్ప దేశాంతరములనుండెడి వృక్షలతాదు లెవ్వియుఁ గానరావు. అవి మనము నానాఁటి కియ్యేడల నాటింపవలెను. అందులో "బొమ్మజెముడు" దనునది కడుముఖ్యమైనది. దాని నప్పుడప్పుడు భూలోకములో మీరు చూచియుండవచ్చును. అది మిక్కిలి యుపయోగకరమైనదని వేఱే నొక్కి వక్కాణింపనక్కఱలేదు. ఈ స్వర్గమునకుఁ జుట్టును దానిని నెలకొల్పితిమేని యేకోటయును దాని యెదుటఁ బనికిరాక దుర్గమమై యుండును. దానినిఁ బెంచుటకంత శ్రమ మక్కఱలేదు. ఐకమత్యమునఁగా దానిపుట్టలనుజూచి మనము నేర్చుకొ వలసినదిగా నుండును. దాని ముండ్లు మన యింద్రునిగారి వజ్రాయుధము నధిక్కరించు నని చెప్పుట కేవలస్వభావోక్తి. దానిపండ్లు కేవలరమణీయములై నిరాధారమ్ములగు నేకదృష్టులకు జీవనము కలిగించుచుండును. వ్యర్థముగా మంచిబలముగలిగి యౌవనదశలనుగడపు పండితులకు దానము లొసగించువారు వారిం జూచియైన దానపాత్రత నేర్చుకొందురుగాక! అట్టి బెట్టిదపుంగట్టడ చుట్టును కలిగియున్నచో మున్ను గరుత్మంతుఁడు మన యమృతమును దస్కరింపఁగలిగెడివా? "ఎగిరివచ్చెడి పక్షుల నది యాపునా?" అని మీకు శంకగలుగవచ్చును. ఆ మట్టలను గొన్నింటిని నఱికి యమృతకలశములపై దట్టముగాఁ బఱచి యుంచితిమేని యయ్యవి బ్రహ్మభేద్యములని చెప్పవలయునే? ఇట్టి యుపాయములు భూలోకము నుండి నేర్చుకొనవలెను. అందులో నిప్పుడు మఱి

యును బుద్ధిమంతులు బహులు దేశీ పూర్వుల మూఢ్యదోషము వలన జరిగినలోపముల నన్నింటిని సవరణ చేయుచున్నారు. దేవతలమై యుండియు "పేరు గొప్ప, ఊరు దిబ్బ" అన్నట్లు నిరుపమానములగు కతన నాగలోకములో మనపేరు మూర్ఖులకు బర్యాయమగు "దేవదస్యు"గా మారినది. మనలో తలగలవారి పేరు "దేవాదిదేవదస్యు" అని వాడబడుచున్నది. మనవిష్ణువు పేరగు "దామోదరుడు" అన్నది శుద్ధదరిద్రునకు బర్యాయ పదమై యున్నది. ఇక మనకు ప్రియమగువా రెవ్వరేని యున్నచో వారు "దేవానాంప్రియు" లని వాడబడుచున్నారు. ఆ శబ్దమున కర్థము మూర్ఖుడని యింతకుమున్నుదాహరించిన పాణినియే నిర్ణయించియున్నాడు. "నానాటికి దీసికట్టు నాగంభట్టూ!" అన్నట్లు మనకిట్టి దురవస్థ వచ్చియున్నది. ఇతర దేశస్థులింత తేలికగాఁ జూచుటకు ముఖ్యకారణము మనసోమరితనమేయని చెప్పుటకన్న నందులోఁ బూర్వాచారపరాయణత్వం గూడఁ జేర్చినఁ గొంత యనుకూలముగా నుండును. ఇక మన యూరువాండ్ర దుస్థితివిచారింతము. "ఇంద్రాణి" అనఁగా మన దేవేంద్రుడుగారిభార్యయగు శచీదేవియేకదా! ఈ పేరుచేత ముండమోపిని వాడుచున్నారు. తగినంత చదువు లేదను హేతువుచే నీపెనంత చులకనగా వారుతలంచుచున్నట్లు మనమేల యూహింపఁగూడదు? ఈచూపినదృష్టాంతములవలననే మనము పూర్వాచారములు వదలవలసినట్లు మీామదికి నాటియుండక వచ్చును. ఇంకను ననేకము లున్నను గ్రంథవిస్తరభయమున

వింతటితో విరమించుచున్నాను. ఇంతకును మనలోఁ దగిన గ్రంథములు లేకపోవుట గొప్పముప్పుగా నున్నయది. ఏమికాల కర్మదోషమో కాని మనపండితులు పొడుముకాయపై దశావతారములు చెక్కుటయే కాని లోకోపకార మించుకయు నెఱుఁగరు. ఇదిగాక కేవలమును కవిత్వమున కేర్పాటైనవారే మనకు లేరు. శుక్రాచార్యు లున్నను; అతఁడు రాక్షసపక్షము లోనివాఁడు; అతని కొక కన్నుగూడ లేదు. అక్కతన నంత సులభశైలిని వ్రాయలేఁడు. “తుంటికొట్టిన పండ్లు రాలినట్లు” దీనికిని దానికిని సంబంధ మేమని మీరు శంకింపవచ్చును. దాని కింకొకసారి యుత్తరము చెప్పఁదలఁచి యిప్పటికి విరమించి ప్రకృతమును ముచ్చటించుచున్నాను. ఇఁక బృహస్పతిగారు. ఈతఁడు కేవలపండితుఁడే కాని కవి గాఁడు. కొంచెము చెప్పినను నయ్యది “బలవంతపుబ్రాహ్మణార్థ” మన్నట్లు శ్రవణకటువుగా నుండునే కాని సరసముగను సులభముగను నుండదు.

“శ్లో. కవితా వనితా చైవ స్వయమేవాగతా వరా,
బలాదాకృష్యమాణా తు సరసా విరసా భవేత్.*”

అన్నది మీ రెఱుఁగనిది కాదు. ఒక్కచోఁ దేలికశైలిగా వ్రాయఁబూనినను చిరపరిచిత మగుకతనఁ బూర్వాచార పరిపాటి రాకమానదు. మనము పరిష్కరించినశైలి నీలోకములోఁ గవిత్వము చెప్పువారు లేరనియే నేను నొక్కిచెప్పఁ

---

* కవితయు, వనితయు తనంతటఁ దానుగా వచ్చినచో రసముగా నుండును. అట్లుగాక బలవంతముగా నాకర్షింపఁబడినయెడల నెంతసరసయు విరసయగును.

గలను. నే నిట్లనుట నసూయచే నని మీరు భావింతు రేమో! ఇంతకుమున్ను గురుశుక్రులు రచించినపుస్తకము లున్నవి కదా! అవి కేవలము విభూతిరాల్చుచున్ననో చక్కగా నున్ననో సహృదయులగువారు గుర్తింపఁగలరు. అందులో బృహస్పతి యున్నాఁడా! ఇతఁడు శుద్ధవైదికశిఖామణి. ఇతనికి మంత్రి యనుపేరుగూడఁ జెల్లదు. వైదికప్రధానత్వమునకుఁ గల గౌర వము భూలోకము పోయి చూచినవారికి గాని యంతగాఁ దెలియదు. కాని యిప్పుడిప్పు డచ్చట వైదికులు లౌకికులకన్న నధికనాగరికత కలిగి వారు సంధ్యావందనములవలెనే నిషేధించి నను పీరు పాదప్రక్షాళనాదికమును గూడ నిషేధించి మహోన్నత దశలోనికి వచ్చుచున్నారు. ఏమిపాపకర్మమో కాని కొందఱు మాత్రము నాగరికత నిచ్చుభాష నొదముట్టఁ జదివి యుద్యోగు లయ్యును తమపూర్వు లాచరించి రని చెప్పి యిప్పటికిని వైశ్వ దేవాదిదుష్కృత్యము లొనరించుచు మనకుఁ గడుపునొప్పికి హేతుభూతు లగుచున్నారు. ఇవె యింతటితో విడిచి ప్రకృతాం శమునకు వత్తము. ఇఁక బుధుఁడు; ఇతఁడు నామమాత్రముచేతనే పండితుఁడు. ఇట్టి పండితపుత్రుఁడు లోకమున కేమియుపచరిం చును? వినను కలానిధిపుత్రుఁడుగూడ నైయుండుటచే నితఁడు పనికిరాఁదగినవాఁడే కాని పూర్వాచారపరాయణత యితనిని పాడుచేసిన దని శోచించుచున్నది. ఇఁక ఋషులు. వీరిని మనయి ప్పటియింద్రుఁడు గౌరవింపఁదగినదే కాని వేదెవ్వరును దరికి రానీరు. వెనుక నహుషుఁడు స్వల్పకాలము స్వర్గమును బాలిం

చుట మీరందఱును నెఱిఁగినదేకదా! ఆతఁడు వీరల తెలివి తేటలు చక్కఁగా గ్రహించినవాఁడు కనుకనే పల్లకీబోయీల క్రింద ప్రయోగించినాఁడు. ఆప్రభువు కొలదికాలమునకే యను గంటెను గాని కానిచో మనస్వర్గమున కెక్కుడుమర్యాద గలుగఁజేయఁదగినవాఁ డనుటకు సందియము లేదు. ఇంతియును శచీదేవిపూర్వాచారపరాయణాతి యుతసి కాశద గల్గించినది. వ్యభిచారము తప్పు గాని తనభర్త యొక్కఁడికో పోయి వార్తయే దెలియరాకున్నసమయమునఁ దాను వేఱొక్కని వరించుట తప్పు గాదని యూహింపకయుఁ దోఁచక పోవుట కను నబ్బురముగా నున్నయది ఆపెతప్పేమి? విద్యావిహీనలగు స్త్రీల కిట్టిధర్మసూక్ష్మము తెల్లు పోపకట్టెనే? ఒకవేళ శచీదేవి ధర్మాధర్మము తెలిఁగినదే యైనను గావచ్చును గాని యిప్పటివల భూలోకమునఁగూడ స్త్రీపునఃపరిణయబోధకములగుసులభశైలి పుస్తకము లప్పటికి లేకుంటచే నాపెకట్టిబుద్ధి పుట్టక పోవచ్చును. నహుషునిరాజ్యభ్రష్టతకుఁ గారణము ఋషిశాప మని మనవారనేకులు చెప్పుచున్నారు గాని నా కది యంత నమ్మకముగాఁ దోఁచదు. ఆఋషులకట్టిశాపము లన్నియుఁ దప్పు లని నిరాఘాటముగా నేను చెప్పుచున్నాఁడను గదా! వారి కట్టిశక్తియే నిజముగా నున్నచో నన్నేల శపింపఁగూడదో? ఆసంగతిని మీరే యోజించుకొనుఁడు. ఆతఁడు కొండచిలువ యైన సంగతికూడ నంతగా విశ్వాస్యము కాదు. ఏకారణముచేతనో రాజ్యము మాత్రము పోయియుండును. దానికి సంఘసంస్కరణ మప్ప

టికి లేకపోవుటయే ముఖ్యకారణ మని నాయభిప్రాయము. ఆమహానుభావునిదినములలోనే మనస్వర్గమునఁ గొంచెముగొప్ప భూలోకభాషలు వ్యాపించినవి. ఆహేతువుచేతనే మన మిప్పు డామూలగ్రంథములు తెప్పించికొని మన నానాఁటికి బాగుపడుట కనకాశ మిచ్చు నని యూహించుచున్నది. ఇప్పు డేస్వర్గసుస్థానము నకు దారకములగు సులభశైలిపుస్తకములు భూలోకమున నాంధ్రాదిదేశములలో కొల్లకొల్లలుగా నున్నవి యని చెప్పియే యున్నాను. వానిం దెప్పించి మనమ ట్లుండఁ ముందు మనస్త్రీలచే చదివింపబడెను. ఆగ్రంథముల సాహాయ్యముననే భూలోకమున స్త్రీ లెల్లరును గాకపోయినఁ గొందఱైనను దేవి తేటలు కలవారై నాగరికత నభ్యసించి సమాజము లేర్ప ఱచుకొని స్వయముగా నుపన్యాసములుకూడ నిచ్చుచున్నారు. అందులోఁ గొందఱు ప్రౌఢలు భయమువీడి సిగ్గు విడిచి యనేక పురుషవ్యాఘ్రములుగల సభాగృహములయందుఁగూడఁ దమ కున్నశక్తిని ప్రకటించుచు నుపన్యాసము లిచ్చుచున్నారు. కాని యిట్టినాగరికత సంపాదించియు వారేలొకో పూర్వాచారపరా యణతను వ్రతాద్యాచారములవలన నింకను వెలిబుచ్చుచునే యున్నారు. అప్పుడది కేవలము వినికమాత్రముననే కాక వారు ప్రత్యేకము నధికారిణులుగానున్న పత్రికలయందుఁగూడఁ గన్ప ట్టుటకెంతయుఁజింతించుచున్నారము. ఆవ్రతాదికము మన్నించు చున్నంతవఱకును వీరు పరిపూర్ణనాగరికతను బొందలేదనియే మాయభిప్రాయము. వీరికి మార్గప్రదర్శకు లట్టి వ్రతముల నంగీ

కరించనందున నిష్కారణముగా గురుద్రోహమున కొడిగట్టుచున్నట్లు లైనది. వ్రతములలో నాచారము, దానిలో గోమయము దానిలో బ్రాహ్మణపూజ, దానిలో సపాత్రదానములు, విగ్రహారాధనము ఇవి యన్నియును వీరి నముగంటఁ దొక్కక యేల యూరకుండును? ఇంతకాలమునుండి వీరివిషయమై ప్రాజ్ఞులు చేసినపరిశ్రమ మంతయు వ్యర్థమే యని మాయభిప్రాయము. ఏమన, వీ రాయావిద్యలు నేర్చియుండియును శుభకార్యములలోఁ బామేసభ్యులనానందపెట్టక వేశ్యాపిశాచములమేళములనే తమయిండ్లకుఁ బిలువ నంగీకరించుచున్నందులకు మావిచారము పట్టలేకపోవుచున్నారము. విద్య యనునది తామానందించుటకే పుట్టక యొరులయానందమునకుఁగూడ భగవంతుఁ డుద్దేశించినట్లు మేము దృఢముగాఁ జెప్పఁగలము. అందులో సంగీతాభినయములు చెప్పనేయక్కఱలేదు. లజ్జ యనునది పూర్వాచారపరాయణు లొప్పవలసినదే కాని మే మంగీకరించువారము కాము. అందులో స్త్రీలకు బొత్తిగాఁ బనికిరాదు. వ్యభిచారము దక్క స్త్రీల కేయ్యదియును దోష మాపాదింపనేరదు. అట్టిచో వీ రిట్లు సంశయింపనేమిటికి? ఓహో! భూలోకవాసినులగునాగరికపతివ్రతాశిరోమణులారా! మీరు విద్యలు నేర్చుట కేమిసార్థక్యము? "శ్లో. అంతర్గుడగుడాయతే, బహిర్వక్తుం నశక్యతే" అన్నట్లు లోలోన గొణిగికొనుట కన్నఁ బొరపాటుండునే? అందుల కిప్పటి సంస్కృతపండితులు చాలరా? మీరుకూడ నదేపక్ష నవలంబించుచున్నారేమి! జాతి

మతాదిద్వేషములవలెనే స్త్రీపురుషాదిభేదములు కలలోనైనఁ దలఁపక మహాసభలలో మీ రేల యుపన్యసింపఁగోరుచున్నారు? మీరు లజ్జ యుండవలెనని విధించిన పూర్వులు స్వార్థపరు లని యేల తెలిసికొనుచున్నారు? "శ్లో. నస్త్రీ స్వాతంత్ర్య మర్హతి" అన్న మనుస్మృతియే మీ కిప్పటికిని ముఖ్యమగుచున్నదా? పూర్వపుగ్రంథములు చదువవల దని యెన్నిసార్లు బోధింపవలెను? వానివలన విరుద్ధజ్ఞానోత్పత్తి కలిగెడికదా మనపూర్వులు వెఱ్ఱియెత్తి తాము పాడగుటయుండక "తాఁజెడ్డ కోఁతి వనమెల్లఁ గాల్చె" నన్నచందమ్మునఁ బ్రపంచము నెల్లఁ జెఱిచినారు. ఆంజనేయులు తోఁక పెంచుట, రావణాసురునికి పదితలకాయ లుండుట, సీత యగ్నిలో దుమికి కాలిపోకుండుట, రాముఁడు సప్తతాళములు నఱకుట, ఈశ్వరునకు విల్లు పర్వతమగుట, సముద్రమును కోఁతులు దాఁటుట మొదలగువెఱ్ఱి కథలు చదువుచున్నంతకాలము మీ రెట్లు నాగరికత పడయనేర్తురు? ఆ యా యాగ్రంథములలోనిగాథలే మీరు పఠింపనెంచినచో విరుద్ధములు సవరణచేసి వ్రాసినపుస్తకములు చదువుకొనుఁడు. భర్త తనపై నించుక యనాదరము చూపినంతలో నగ్నిం బడనెంచిన సీతచరిత్రము మీకు స్వాతంత్ర్యభంజకమగుటయుండ మగఁడుపోయినపిమ్మటనేని యొప్పుకొన దగనియగ్నిప్రవేశమును నాథుఁ డున్నప్పుడుగూడ విధించుచున్నదికదా! ఇంతకన్న దుర్నీతి యెందుండును? సభాకంపమును గలిగించెడువిద్య చెడువిద్య యని మీ రేఁకనేనిఁ దెలిసికొని తగినంతస్వా

తంత్ర్య మవలంబించి భర్తలకు బానిసలై యుండు కోడిసంసారిణులన్ గూడఁ దగినంత శీఘ్రకాలమున నుద్ధరింపుఁడు. అందులకు సమాజోపన్యాసములు ముఖ్యము. కుటుంబమహాసముద్రమున నీఁదుచుండెడిమీకు దూర దేశములలో నయ్యెడిమహాసభలకుఁ బోయి యుపన్యసించి లోకము నుద్ధరించుటకు వీలు గాకున్నను మీమీగృహములఁ దటస్థించెడిశుభకార్యములలో బంధువర్గము లొక్కచోటికిం గూడుచుండును గావున నట్టియెడల మీ వాక్సుధాధార లెల్లరహృదయమ్ముల కెక్కించి సభదీర్చి యుండు సమయమ్ములు సార్థకమ్ము లొనరింపక దిక్కుమాలినవేశ్యల బాతుకూఁతలలో నేల కాలక్షేపము చేయుచున్నారో మే మరయ లేకున్నారము. పంచభక్ష్యపరమాన్నములలో విందులకు విందులొనర్చుటకన్న నిట్టిపట్టున దోస మేమున్నదని మీరు భావించితిరో మాకుఁ బోడకట్టకున్నయది. పరమాత్మను దెలిసికొనుటకు బాహ్యవేషములవలెనే పాతివ్రత్యమునకు లజ్జాద్యాడంబరంబు లనవసరములు. మీరు పతివ్రతలుగా నుండుటకు భర్త్రాదులచేఁ గల్పింపఁబడిన "ఘోషా" లు మొదలైన వంతి పాటింపఁదగినవా ? చూడుఁడు.

" క. శీలమున మానరక్షణ
మేలలన యొనర్చు నద్దియే సతి భర్తల్
పాలింపఁ బతివ్రత లగు
లీలావతు లెందఱో లేరె జగమునన్."

అని యింద్రుఁడు నహుషరాజ్యకాలమ్మున నతనికిఁ గొంకి నీ వనుగ్రహించినఁ గాని నా పాతివ్రత్యము నిలువనేరదని దుఃఖించు శచీదేవికిఁ బ్రత్యుత్తర మిచ్చియున్నాఁడు. దీనిం దెలియ నుంకింతు రేని దేవీభాగవత షష్ఠస్కంధమ్మునం జూచు కొనుఁడు. అట్టి యీ దేవీభాగవత మంతయుఁ బ్రమాణముగా నెంచుకొంటిరేని చెడిపోయెదరు సుఁడీ? అందులోఁ గలియుగ ధర్మము లని మొదలుపెట్టి యిప్పుడు సంఘసంస్కరణకర్తలు మన కేర్పఱచిన మంచికార్యమ్ము లన్నియు దుష్టములుగా నిందించియున్నాఁడు. వేదాదులందు బొత్తిగాఁ బనికిరావనియు నట్టిపని చేసినవారు మహాపాపాత్ము లనియుఁ గూడ వ్రాయుట యట్లుండ ననేకవిరుద్ధాంశములు బోధింపఁబడియున్నవి. కాన శక్తియే జగత్కారణ మను నొప్పుటవలన స్త్రీల కెక్కుడు స్వాతంత్ర్యము పలుచోట్ల నిర్ణయింప బడియున్నది. ఆవిషయము మీకిప్పుడు ముఖ్యమైనదే కనుక నందులకై యీ పురాణము నొక్కసారి చదివి హంస నీరమునువదలి క్షీరమును గ్రహించిన తెఱఁగునఁ బ్రకృతము మీకుఁ గావలసినంతవఱకు గ్రహింపుఁడు. పుట్టలలోఁ బాలుపోయుట, దేవాలయములలోనికి నేఁగుట, తీర్థయాత్రాదిక మొనర్చుట, బ్రాహ్మణులకు నమస్కరించుట, తులసి నారాధించుట, దీపములు పెట్టుట మొదలైన వ్యర్థకార్యములు త్వరలోఁ గట్టిపెట్టుఁడు. విద్యార్థులకు వారములు గాని, మాధుకరము గాని మీభర్తలు సమ్మతించి నను మీరు సమ్మతింపకుఁడు. గ్రుడ్డివాండ్రు కుంటివాండ్రు మొద

లగు నసమర్థులకుఁ దప్ప మీద్రవ్యము వినియోగింపకుఁడు. ఒకవేళ మీకు చిరపరిచితివశమ్మున వ్రతాదులు మాననేరరేని యయ్యెడల నేవర్ణమేనియు నగుఁగాక! పంగ్వంధవికలులనే యారాధింపుఁడు. దాన నిహలోకమ్మునఁ గొంచెము మిమ్ము నవ్వినను పరలోకమునకు హానియుండఁగూడదు. "వ్రతములలో మాలమాదిగల నెట్లారాధింతు?" మని మీకు శంకింపవచ్చును. జాతిమతాదిద్వేషము లనసరము లేదనుటచేతనే మీకు త్తర మిచ్చినట్లే యైనను నింకను మీకు చేదస్తము వదలకున్నయెడన నట్టియెడ నారాధించు బ్రాహ్మణులనేనియు గ్రుడ్డివారినిగానో కుంటివారినిగానో చూచి పూజింపుడు. "అట్టివారు చదువు కొన్నవారుగా నుండరేమో" అని మీకు శంకింపవచ్చును. కుంటివారం డనేకులు చదివినవారు గలరు. గ్రుడ్డివారిలో నయిత మట్టివారు దొరుకుదురు.

"క. విను మూర్ఖులైనద్విజులకు
ధన మీవల దిచ్చెనే నుదర పోషణకుఁ
గనిపెట్టి యీవలయు లం
ఘన మొనరింపగఁ దగదుగా! ధర్మములన్"

ఇదియును దేవీభాగవతములోనిదే. కనుక నెల్లరకును శాక్రసారిక వ్రతములు వచ్చుటచే బ్రాహ్మణులలో నింద ఔక్రసారి గ్రుడ్డివారుగాని తదితరులు గాని దొరకక పోవచ్చును. ఇదిగాక మీ రట్టివారికిఁ దప్ప దానాదిక మొసఁగ రని తెలిసి వారు స్వోదరపోషణమ్మున కదియును నొకయాధార

ముగా నెంచుకొని బలవంతముగాఁ గన్నులు పొగొట్టికొనుట మొదలగు దుండగములుకూడ నొనరింపవచ్చును. కనుక జాతిమతాంతర ద్వేషములు పాటింపఁ జొచ్చితివా యనేకులు దొరకవచ్చును. పేరంటమునకుఁ గావలసినచో నెందఱో యాఁడు పాంథులుగూడ సువాసినులే యచ్చితివా యున్నారు. దంపతులు గావలసినచో సందులకొలఁది వారలును దర్శింపవచ్చును. ఇంతకును మావంటి పనిమన్నులకుఁ జెప్పవలసినదే కాని వ్రతములు చేయుట యనవసరమని మా యభిప్రాయము కాదు. "పోనిండు; పునఃకొంటు కలవారు అసమానులకుఁ బెట్టుచు స్త్రీకార్యములలో బ్రాహ్మణులనే యేల యారాధింపరా?" యని శంకింతు రేమో? అట్టియెడ జాతిమత ద్వేషములు వదలక పోవుటొండె భగవంతుఁ డొసంగిన కర్తవ్యపాలనమును లవ్వారికి మీరు విజయాగఁ గొట్టినవా రగుదు రేమిసందేహము? అంతకన్న భగవంతుని దృష్టికిఁ బాతక మొండుండునే? కావున మిమ్ము వ్రతాములు మానుఁడని చెప్పుటకే యిది మొత్తమొక మాటలుగా నెంచుకొని యెవ్వరి మానుకొనుఁడు. అంతవరకు కును మహోన్నతదశ మీరు పొందెదరు నే మూహింపను. దేవతలనఁగా నెవరో కారు. మేమే. మాకును మీకును భేదము లేదు. కరచరణాదు లన్నియు నొక్కటియే. ఇంతకుమున్ను మాల మాదిగలను మీ రెట్లు హీనులుగాఁ జూచుచుండిరో మేమును మీయెడల నంతగాకపోయినను గొంతవరకును భేదము పాటించు చుంటిమి. అప్పుడది మీలోకమున బయలుదేఱిన సంఘసంస్క-

ర్తలు మాకుఁగూడ బోఁగొట్టి సర్వసమత్వ మాపాదించిరి. ఇఁక మమ్ము మీ రెందులకారాధింపవలయును? మున్ను మా స్వస్థితి బాల్యదశలో నుంటచే మీ యారాధన లంగీకరించినను నిప్పుడు పెద్దఱవిడిచి కనులు తెఱచినాము గనుక మీ పూజలతో మా కవసరము లేశమైనను లేదు. పొత్తరలు గట్టువార లుద్యోగము లకు వచ్చినపిదప వారి నెల్లఁగల్లింపోరి మేము నేఁటి యొక వాణిజ్యమో మఱియొకటో చూచుకొని సావిత్ర్యాగాముల మనఃపూర్వకముగాఁ బరిత్యజింపుమన్నారము. ఓహో! స్త్రీ లను గుఱించి చెప్పుచుఁ బ్రకృతాంశమును సవరించుకొను మ్చాంప్పుడు. మన లోకముగతి యిట్లుండఁగా భూలోకమునందుఁ గూడ మనము నీతులుగఁ జెప్పుట "ఉట్టికెగురలేనమ్మ స్వర్గమున కెగిరె" అను పూర్వోక్తి సామెతవంటిది గాకుండునే? ఇది యటుండ మనము సురాదిశబ్దములచే వ్యవహరింపఁబడుట తగ్గించుకొనవల యును. దీనివలనఁ గలుగు నష్టములు మీ రెఱుఁగకపోవచ్చును. అప్రధానముగా నీ సురాదిశబ్దములను సహించుచున్న భూసురులు సోమరిపోతులలో మొదటివారై చెడిపోవుచున్నప్పుడు ప్రధాన ముగా సహించు మనము పాడగుట కేమి యాశ్చర్యము? ఇఁక నొకటి; యీ సురశబ్దమును తెలుఁగులో స్త్రీపరముగా వాడు చున్నారు. అది మన తెలివితేటలనుబట్టి వారు మనలను ధిక్క రించుట గాక మఱియొకటి గాదు. వారిలో భార్యావాచక మగు దారాశబ్దమును బుంలింగముగా వాడుకొనుచున్నారు. వారి యాఁడువాండ్రను పురుషులవంటివారనియు మనమందఱమును

నాయుడుదానికన్న నధములమనియు వారి యభిప్రాయము గావచ్చును. ఇంకను నిట్టి వనేకములు చూపవచ్చును. మనము మూర్ఖతచే దెలిసికొనలేముగాని మన దేవతాశబ్దమే మనకు స్త్రీత్వ మాపాదించుచున్నది. "మగఁ డొకటి కొడితే మధూకరవ్రాఁ డొకటి కొట్టినట్లు" వారిదేమి తప్పున్నది? మన మెఱుఁగలేక స్వార్థపరులగు బృహస్పత్యాదులవలన నిట్టి దుస్థితికి వచ్చినాము. ఈ పెళ్ళియ్యము మనకుఁ బురోహితుఁ డగుటచే నిజమే వెళ్ళియున్నారు. గతిజలసంబంధమువలన నేమి ప్రయోజనము? కాని, యికముందైనను మనము చక్రిని పేరు పెట్టుకొనవలెను. అట్టివి జంటపేర్లు మొకటి కనుపట్టుచున్నది. ఇది యంతి జాతినుతాపిద్వేషాపాదకముగా లేదు. పనుపుత్త్య మొలనుగూడ మనము సంబంధిబాంధవ్యముచే గలుపుకొన్నను నిత్యని వినయముగాఁ గోరింపను. అంతే యదృష్టము మనకుఁ బట్టి శిలాప్రతిష్ఠానమును గూడఁ జేర్చుకొంటిమేని అప్పు డిద్దా. న ద్యవించి పదార్థపదముచే నాపడుబడునము. ఓ యీశ్వరా! మాకట్టి సర్వసమత్వ మెన్నటికిఁ గలిగించెదవు? నీ సృష్టికి సర్వము నొక్కటియే కదా! లేనిచో నీవు సర్వసముఁ డనుమాట యెట్లు చెల్లెడిని? ఇఁక నొకటి మనలో గొప్పదురాచారముగా నున్నది. స్త్రీలే గర్భములనుఁటయుఁ బువ్వు లట్టిభారమును వహింపవలెనుటయు విూ రెఱిఁగినదే. ఇఁకముందదియు గాక మన మీభారమును కొంత వహించుకొనవలెను. అబలలను సంగతి మన మఱచిగియు నింతటిభారము వారలపైఁ బ్రత్యేకముగా నిడుట

మనకు ధర్మ మెట్లగును? "ఇప్పటికి మన స్త్రీల కట్టిభాగ్యమే లేదుకదా! ఈ చట్ట మెందుల కనసర" మని మీరు శంకింప వచ్చును. ఇఁక ముందేని యిట్లు చేయవలె నని మీరు గ్రహింతురుగాక! స్త్రీలు మనతో సర్వవిషయములచేతను తులఁదూఁగ వలయు ననియే నా యభిప్రాయము కాని వేఱొండు కాదు. మనకు రాజ్యాంగసంస్కారణ మొకటి ముఖ్యావసరము. "అక్కడను నిన్నే తగులఁబెట్టు మన్నా" రన్నట్లు బ్రహస్పతియే దానికి ముఖ్యప్రతిబంధకుఁడు. ఈ వైదికప్రధానత్వము తగ్గింపవలయు నని వెనుకఁ జెప్పియే యున్నాను. హావిర్భాగాదిక మింద్రుఁడు గూడ దినకుండునట్లు కట్టుదిట్టు జరుగవలయును. దానితో పాటుగా నచ్చరలను సభకు రానీకుండుట, వారిలో నితఁడు వ్యభిచారాదికము చేయకొనకుండుట, శృంగారకావ్యములు వినకుండుట మొదలైనవి యావశ్యకము లని వేఱే చెప్పనక్కఱ లేదు. "కావ్యాలాపాంశ్చ వర్జయేత్" అనుటవలన మొట్టమొదటికిఁ గావ్యములే వినుట మానినచోఁ గొంత యుక్తముగా నుండును గాని పూర్వపుకావ్యములవలెఁ గాక పఠనపాఠనయోగ్యములగు కావ్యము లేమి, యితరగ్రంథము లేమి యొక మాదిరి యాంగ్లాదికవులచే నిప్పుడు భూలోకమున రచింపఁబడు చుండుటచే నవ్యావి గర్హ్యములు గావు గనుక వానిని వినుట కొప్పుకొనవచ్చును. "శ్లో॥ వాణిజ్యే వర్తతే లక్ష్మీః" అనుట వలన వృత్తులలో వాణిజ్యము మంచిది గనుక మన మద్దాని నవలంబించి జీవింపవలసి యుండును. ఇఁక ఋషులున్నారు.

వారిందు దోషము లనేకము లుండునని యిందుల కంగీకరింపకు. వారికి భృత్యోపాధ్యాయత్వ మేర్పఱచవలయును. అందుల కేని నాకు సుఖసుఖాల నోడఁబడకు. హోమాదు లన్నియు భూలోకమున నడుగంటినపిదప జీవనార్థ మేదో యొకవృత్తి నేల యంగీకరింపరా దంటాతము. మొట్టమొదట భూలోకమునందును సట్లనే సంగీతకులు తెగనిలిపి తెంద కందఱును గాయన్నను నందు గొందఱిప్పటికి నొప్పుకొని యిప్పుడిప్పుడు మాలమాదిగలు విద్యార్థులుగాఁ గల పాఠశాలలలో సయితము పాధ్యాయత్వము నంగీకరించుచున్నారు. ఈ విషయమును వారిం జూచి మనను నేడు నేర్చుకొందము. లేదా తిండి లేక మాడి చావుట మనకేమి? యింతకన్న నితరే గతి గల్పింపలేము. వారు మనల నెంత శత్రువులుగాఁ జూచినను వారి యెడల మనకు నిజమైన శత్రుత్వము లేమి గనుక నిట్లు చెప్పుచుంటిమి. ఆదరించు రాజులు లేక భూలోకమున సంగీతపాఠకులు వేశ్యల కుపాధ్యాయత్వ మవలంబించి జీవించుచున్నారు. కొందఱు మాత్రము కులస్త్రీల కది ముఖ్య మని నాగరికతగల గృహస్థులు చెప్పించుచుండుటచే నకృత్యమునఁ బొట్టఁ బోసికొనుచున్నారు. అట్లనే యిక్కడి తుంబురునారదులును నిప్పటికి జీవించుటెట్లు గాక! నాగరికత ప్రబలినకొలఁదిని వేశ్యావృత్తి యడుగంటును గాన వారలను మనస్త్రీలవలననే పోషింపఁబడువారినిగా నేర్పఱచుకొందము. అది యిప్పటిసంగతి కాదు. కొంతవఱకు కాలోచించిన నీ గాయకులచే మనము చెప్పించుట కొంత వ్యభిచారకారణమే కాని; అయినను భూలోకములో

వారికన్న నీయెడల మనము తెలివితేటలు కలవారము కాము గనుక నట్టి సంశయమును బొందఁగూడదు. ఈ రంభాదులచేఁ జెప్పించినను జెప్పించవచ్చును. దానివలనను గొన్నిదోషములు కన్పట్టుచున్నవి. కాని ; అట్లయినచో స్త్రీవిద్య నిషిద్ధము. అని సంఘ సంస్కరణమున కత్యావశ్యక మని యనేకవిధములఁ జెప్పియే యున్నాఁడను. ఇఁకనొకటి. "ముఖ్యమైన సంగతులు చూచుకొనక వేదాంతికమును పూర్వాచారములను నిందించి సర్వవిషయములలోఁగూడ నిన్నిమార్పు లెందులకుఁ గావల యును" అని మీరు శంకింపవచ్చును. "తీఁగ గదలిచే డొంక గదలు" నని మీ రెఱుఁగుదురు గనుక నా విషయమై వేఱే సమాధానము చెప్పఁ దలఁచుకొనలేదు. ఈ యొక్కటి రెండు సంగతు లైనను మనమింత యల్లరి చేసినపిమ్మటం గాని పూర్వాచారపరాయణు లంగీకరింప రని యింతవఱకు చేటభాంతము పెంచవలసి వచ్చినది. అట్లని యీ సంగతులు మంచివి కావని మీ రభిప్రాయపడెదరు సుడీ! అట్లు స్వప్నములో నయినను తలంపకుఁడు. ఊరకే యిట్లు చెప్పితినే కాని నేను చెప్పినమార్పు లన్నియు నంగీకరించినం గాని మనకు మహోన్నతదశ పట్టనే పట్టదు.

ఇఁక మన మవలంబించవలసిన ముఖ్యమైన వృత్తులు కొన్నింటి నుదాహరించి ప్రసిద్ధికన్న మహాపతివ్రతల చరిత్రములు దిఙ్మాత్రముగా వాక్రుచ్చివిరమించుచున్నాఁడను. మనము వాణిజ్యములోనికి దిగవలయు నని చెప్పియేయున్నాను. దానిన్

నార్చి మోహింపఁగా సంతుష్టాంతర్వ్యాపారము కను ఆరాధకా రిగాఁ గనుపట్టుచున్నది. ఇట్లనుటచేఁ దక్షిణవి మంచివి కావని నా యభిప్రాయము కాదు. అంతమాత్రో నయ్యది సుగమ్ముగా నవలంబించఁదగినదియు నెప్పటికప్పుడు తగినంత లాభమును జూపించునదియు నని చెప్పవచ్చును. "వాణిజ్యం ధనమూలకమ్" అని యున్నను దీని కంత విశేషద్రవ్యము ముందుండ నవసరము లేదు. దీనిన్ గుఱించి పూర్వు లనేకవిధముల నిందించియున్నారు కాని యయ్యది మనము పాటింపఁగూడదు. ఇది విద్యాభివృద్ధికిఁ బ్రథమకారణము. వర్తకము మొదలగు వ్యాపారముల కియ్యది పట్టుగొమ్మ. ఇయ్యది పురుషులును, వితంతువులగు స్త్రీలునుగూడ నవలంబించవచ్చును. పూర్వకాలమం దెట్లున్నను నిప్పటికాలమున నియ్యది సర్వజనోపకారక మనుటకు సందియము లేదు. కాని దీనిని నవలంబించినవా రిప్పటికిని జాతిమతాది ద్వేషములు పాటించి వేఱువేఱుపంక్తులుగా భోజనములు పెట్టుచున్నారు. ఈ సంగతి మా కంతసమ్మతముగా లేదు. ఇది మనలోఁ గొందఱు పరిగ్రహింపఁదగిన వాణిజ్యరాజము. ఇఁక రెండవది; కటికవ్యాపారము. ఇది కడుఁ జక్కనైన వర్తకము. దీనిపరమార్థము గుఱు తెఱుంగక యనేకు లిద్దాని నొనరించువారిని దూషింతురు. దేహదార్ఢ్య మున్నఁగాని యే జంతువును నెందులకున్ గొఱ గాదు. అందులకు కండ ముఖ్యము. "శ్లో॥ మాంసం మాంసేన వర్ధతే." అనుటవలన దానికియ్యది ముఖ్యము. నరమాంసము మొదలు సమస్తజంతువులను భక్షింతురు గనుకనే రాక్షసులు

మనకన్న నెక్కుడుబలిష్ఠులుగా నున్నారు. "మనము మాత్రము మాంసభుక్కులము కామా?" అని మీరు శంకింపవచ్చును. ఏదో యొకజంతువును జంపి దానియవయవము లొక్కొకరికి నిద్దఱిద్దఱికి భాగములుగా నేర్పఱచి యజ్ఞకర్త లిచ్చెడిదానవలన మన కేమిబలము గల్గెడిని? అత్యాశనమువలెనే యల్పాశనమును ననుపయుక్తమే కదా! అందులకై యీ పుస్తకమునకై కొంత యేర్పాటుగా నున్నచోఁ గావలసినంత మాంసము ధన మిచ్చి తీసికొనవచ్చును. సుంతు మనలోఁ బేసుగలవారు కొంత జీవవృత్తికిఁగూడ దిగవలెను. ఇది మంచివృత్తి యనుటకు భారతములోని ధర్మవ్యాధుఁడే సాక్షి చాలును. అతఁడేదో పూర్వజన్మాదిసంగతులు కొన్ని చెప్పియున్నాఁడు. అవి మనము పాటింపవలసినయవసరము లేదు. ఈ వృత్తివలన భూలోకమునకు నిప్పుడున్న గొప్పయుపకార మేమనఁగా? ముసలిగొడ్లను మేఁక తేసి రైతు లనేకులు సుఖపడుచున్నారు. ఇదిగాక యీ వృత్తియే లేనిచో మేఁకలు కడు వృద్ధిచెంది భూలోకము పట్టకపోవలసి వచ్చును. ఎక్కడ లేనికసవును నివియే భక్షించుటచే నానాఁటికి సస్యవృద్ధి బొత్తిగాఁ దగ్గిపోయి దేశము బీదతనముపాలై చెడి పోవు నని వేఱే చెప్పనక్కఱలేదు. "జీవహింస నామమాత్రావశేష మొనరించిన మహానుభావుఁడగు బుద్ధుఁ డీపాటియూహ లేనివాఁ డగునా?" అని మీరు శంకింపవచ్చును. అతఁ డెట్టివాఁ డైనను నిప్పటికిఁ బౌద్ధులలోనే చేయుటచే నిందులకుఁ గ్రొత్తగా నుత్తర మవసరము లేదు. ఈ వ్యాపారములోపాటు కొమ్ముల

వ్యాపారమును, శౌళ్యవర్తకమును జూచుకొనునది. ఆ రెంటికిని నియ్యదియే కారణము గనుక నిద్దానిగుణాధిక్యముం బ్రశంసించితిని. ఇంక నొకటి ; " ఈ వర్తకము లనాదిగాఁ జేయుచున్నవర్ణములే కాని తదితరులు చేయరా " దని కొందఱు పూర్వాచారపారీణులు బోధింతురేమో ? అందులకు జాతిమతాది ద్వేషములను ఖండించిన మాకుత్తర మతిసులభము. అందఱును అన్ని వృత్తులును చేయవచ్చును. వృథాగా ద్రవ్యము పాడుచేసికొని బీదతనమునకు వచ్చుచున్న భూలోకవాసు లనేకు లిప్పుడు నాగరికత ప్రబలి శాసుసముచుండుట కెంతయు సంతసించుచు వారు సర్వసామాన్యముగా నవలంబించుచున్న యింకొకవృత్తి నిందుదాహరించుచున్నాఁడను. క్షౌరము: ఇది యెవరికి వారే చేసికొనఁదగినది. దీనికిఁ బ్రయాణాదులకుంబలె శుభముహూర్తము తీర్పఁజేసిపూన్పల సంచుకయు విశ్వసింపఁదగదు. ఇది ప్రాతఃకాలమునందే కావలయు నని నియమము పూర్తిగాఁ బాటింపఁదగదు. వృక్షులనుద్యోగులు తమపై యధికారులు వచ్చునప్పుడిద్దానికతమునసే పడుచువాండ్రు కావచ్చును. నానావిషయములను నియ్యది పనుచుఁదనము గలిగించుటకై విధమైనయుభ్యాంతరమును నుండదు. అట్టిదీనికిఁ గాలనియమము కాని, యితరాపేక్ష గాని యుండుట యెంతముప్పో యోజించుట మీకే వదలిపెట్టుచున్నాను. ఇది తమంతటఁ దామే యొనరించికొనుట దోషమని చెప్పు పూర్వాచారపరాయణులపై మన మిచ్చు

పూర్వపక్షము దుర్వార మని వేఱే చెప్పనక్కఱలేదు. "పాయి తిన్నా కంపే గడ్డితిన్నా కంపే" అనుట యెవరెఱుఁగనిది? ఇదియే కాక యతిక్రాంతసంబంధము తాము కలుగఁజేసికొనిచోఁ దమ నగ్నని యాయాపనులన్నియు శరీరముతోఁ జేసినంత వఱకు నితరులచేఁ జేయించుకొని సొమ్ము వమ్మొనరించుటట్లుండ నాపని చేయువారల నతినీచులుగా నెప్పెఱచుట కన్నఁ దమరే యాయాకృత్యములకుఁ జొరఁబడి సోమరితనము సాధ్యమైనంతవఱకు నశింపఁజేయుదు రని నమ్ముచున్నాను. ఇది యిట్లుండఁగా స్త్రీలకుఁ బ్రత్యేకముగా గ్రంథములు బయలుదేరునవఱకును వారివిద్య యభివృద్ధి నందనేరదు. అందులకై నిలుగా వ్రాయదగినకవులు మనలో లేరని చెప్పియే యున్నాఁడను. సంఘసంస్కారిణులుగా నుండుపతివ్రతలను మాత్రమే యందు ముఖ్యముగా గ్రహింపవలయును. అందులోఁ గొందఱిని జెప్పుచున్నాఁడను:—

తాటక

ఈమె మహానుభావురాలయిన సంఘసంస్కర్త్రి నాఁబడు పతివ్రతాశిరోవతంసము. "దేవునై గురువునై" అన్నట్లు సంచరించినట్లు పూర్వగ్రంథములయందు వ్రాయఁబడియున్నను, అయ్యది పాటింపఁదగినది కాదు. ఈమె పరమాస్తికురాలు. అక్కాలమునందే ఋషిహతకు లొనర్చెడి యజ్ఞాదిదుష్కర్మములు

వారింపనెంచెనది. ఇది సంస్కారణమున కెంత ముఖ్యమో మాయుఁడు. ఈపెను ముఖ్యశత్రుసు విశ్వామిత్రుఁడు. అతఁడు నామమాత్రముననే యెల్లరకును శత్రు వనుట కేవిధమైన యాక్షేపణయు లేదుగదా! ఇటీవల నైయాకరణు లని బయలు దేరి యేదో యొకసూత్రమును సృష్టించి యాతనిని సర్వమిత్రు నిగా సమర్థించినారు. అది యంతగా విశ్వసింపఁదగినది కాదు. ఏది యెట్లైనను సర్వలోకోపకారిణియగు తాటకామహాదేవికి నరిపక్షమునను యితని నిట్లు చెప్పుటకన్నఁ దప్పేద మేముండె డిని? ఆపెను యజ్ఞాదిదుష్టకార్యము లిష్టములే దని తెల్పయే యున్నాఁడను. ఈవిషయము సంఘసంస్కర్తలకు ముఖ్యముగా నుండఁదగినదే కనుక నిందుచేతనే యయోగ్యురా లనుటకువల నుపడదు. ఆపెయందిష్టము లేనివారు వ్రాసినచరిత్రములవలనఁ గూడ న్యభిచారిణి యని కన్పట్టనందునఁ బతివ్రత యనుట కేమి సందియము? "అప్రతిషిద్ధ మనుమతం భవతి" అని కదా పూర్వులు చెప్పుదురు. "శాపాదపి శరాదపి" అని యాపె యుద్ధమునందుఁగూడ స్వతంత్రురాలు. ఈచరిత్రముంబట్టి స్త్రీలకు స్వాతంత్ర్యము ముఖ్యముగా వెల్లడి యగుచున్నది. ఈపెకు యుద్ధములలో మారీచసుబాహులు సహాయులు. వీరును యజ్ఞాదులయం దిష్టము లేనివారే. సంఘసంస్కర్తలక్రింద మనము విధిగా బహూకరింపవచ్చును. ఐన నేమి? దైవ మిట్టియోగ్యుల కందఱికిని నచిరకాలముననే మృతి గల్పించెను. "శ్లో.పాపీ

చిరాయు స్సుకృతీ గతాయుః” అనుట యెవ రెఱుఁగరు? మారీచసుబాహులమాట కేమిగాని యీమె కొంతకాలము జీవించియున్నచోఁ ద్రిలోకములలోను ముఖ్యముగా స్త్రీస్వాతంత్ర్యమును స్థాపించఁదగినయిల్లాలు. ఈమెన్గురించి యెంత చెప్పినను జెప్పవలసినదే ఇఁకను:—

శూర్పణఖ.

ఈమె అంతబలవతి కాకపోయినను సంఘసంస్కరణపరాయణురాలు కాకపోలేదు. ఈమె బాలవితంతువులకే కాకయిచ్చయున్నచోఁ బుత్రవతులకుఁగూడఁ బునర్వివాహమునంగీకరించిన పతివ్రతాశిరోమణి. లేకున్నచో శ్రీరాముని వరింపవలసినయవసర మీమె కేమియుండును? ఆయన భార్యాయుక్తుఁడై యుండఁగాఁ దన్ను వివాహమాడు మనుట తప్పిద మని కొందఱు వాదింతురేమో? అప్పటిరాజులు బహుభార్యలు గలవా రగుటచే నట్లు చేసియుండును. సీతను భక్షించెద నని యీమె యన్నట్లు చెప్పుదురు కాని యది యిటీవల వాల్మీకికుకల్పనమే కాని వేఱొండు కాదు. పరోపకారపారీణుల కెంతటి కష్టములేని నమ్ముననులు కీమె నాసికాదివిచ్ఛేదనమే మనకు వేనోళ్ళ బోధించుచున్నది. ఈమెయన్నగారు మొదలైనవా రందఱును నిట్టి యోగ్యులే. అయిన నేమి? పూర్వు లాయాచరిత్రములను దమయిష్టము వచ్చినట్లు వ్రాసి యెక్కుడుగుణ మున్న

నది బొత్తిగాఁ గప్పిపుచ్చి తక్కినదోషమేనియు నయ్యది విస్తరించి ప్రపంచమును మోసముచేసియున్నారు. "శ్లో. పరగుణపరమాణూన్ పర్వతీకృత్య" అనువిధమున వర్తించుసజ్జను లెప్పుడును నరుదుగదా! ఆయీచరిత్రము లన్నియుఁదిరిగియుఁ వ్రాయఁదగునిష్పక్షపాతులగుకవు లున్నచోఁ గొంతయైన నుపకారము జగమునకుఁ గలుగును. కాని, అట్టివారు కనుపడరు. లంకిణి మొదలైనవారిఁగూడ నీపెశోపాటు గ్రహింపుఁడు. ఇంత యెందులకు? త్రిజట యోగ్యురా లని మనవారుకూడఁ గొంత సూచించియేయున్నారు. అసత్యము వ్రాయ బూనినను, అంతరాత్మ యొక్కఁడనో దానికి భంగము కలిగించుచునేయుండును. ఇఁకను:—

తార

ఈమె మొదట వాలికి భార్యయై యతనితోఁ జిరకాలమనేకభోగభాగ్యములం దులఁదూఁగి పదపడి యతఁడు శ్రీరామునిచే నన్యాయముగఁ జంపఁబడఁగా నాతనికై శోకించి సహగమనమం దిచ్ఛగలదయ్యెను లోకోపకారమునకై యాయుద్యమమునకు సాహసింపక సర్వసౌఖ్యములు తీరిన దయ్యు మార్గప్రదర్శకురా లగుటకు సుగ్రీవుని బెండ్లియాడి స్త్రీపునర్వివాహతంత్రమును సల్పినపరమోత్తమురాలు. అందుల కంగీకరించిన యంగదునిగూడ మనము శ్లాఘింపవలసియేయున్నది. "ఇతఁ

డాపెగన్న పుత్రుఁడు కాకుండుటచేఁ గలుగఁజేసికొనలే” దనికొంద ఱును; “ఇది దేవరన్యాయ” మని కొందఱును వాదింపవత్తు రేమో? మొదటిశంకకుఁ గనకున్నను నంతకన్న నెక్కుడుగాఁ బెంచుటచే నతఁ డాఁపఁబూనినచో నంతతప్పిదము లేదని చెప్పు చున్నాను. ఇఁక రెండవపూర్వపక్షమును దేవరన్యాయమనఁగాఁ బునర్వివాహమునకే పర్యాయపద మని సిద్ధాంతీకరించుటకు సంశయ మేమి? కళత్రవంతుఁడగు సుగ్రీవునిం బెండ్లియాడుట కొంత విరుద్ధమే యైనను నయ్యది సుగ్రీవుని లోపమని కాని యింతకుమున్ను చెప్పిన బహుభార్యాకత్వము నాఁటికాలమున కుచితమే యని కాని సమాధానము చెప్పవచ్చును. ఈపెచరిత్ర నాగరికత నేర్చుకొనఁదగు స్త్రీరత్నములకు వేద మని చెప్పవొ ప్పును. మనతార వ్యభిచారిణి గనుక నామె నిందుఁ జేర్చుకొనఁ గూడదు. ఈపుంశ్చలివలన నాపెకు తార యని పిలిపించుకొనుట గూడఁ గొంత హేయ మని తోఁచియుండునేమో ? పాపము ! ఈ యవమాన మీ కులటంబట్టి యా పతివ్రతాతిలకమునకుఁ గూడ రావలసివచ్చెనుగదా! “తాఁ జెడ్డకోఁతి వన మెల్లఁ గాల్చెను” యిట్టిదియే కావచ్చును. ఐన నాపె కేమిలోపము? ఒకవరాంగశబ్దమును, ఒకటే శివాశబ్దమును నెంతతారతమ్య ముగలవస్తువులన్ బోధించుచున్నవో మన మెఱుఁగమా ? అంతలోనన బుద్ధిమంతులు తారతమ్యము గుఱుతింపకుందురే ? ఈతారచరిత్రమునకును, “శ్లో. అన్యే మృతస్య క్రీడంతి దారై

రపి ధనైరపి” అనునార్యోక్తికిని సంబంధింపఁజేసి మృతులభార్యల కెల్ల బునర్వివాహ ముచితమే యని మనము సాధించిన నేమితొప్పగును? ఈశ్లోక మిందులకు విధి గాదని కాని ధర్మశాస్త్రము కాదని కాని కొందఱు వాదింపవత్తురేమో? ధర్మశాస్త్రములును నిట్టివారిమాటలే కనుక వారంత శ్రమపడి వాదింపనవసరముండదు. ఇంకను:—

మండోదరి

ఈమె వాలివలన నంగదునిఁ గని యతనివానరచేష్టలు నచ్చక కాఁబోలును! పులస్త్యకులశిరోమణియగు రావణుని గట్టికొన్నట్లు తోఁచుచున్నది. ఇయ్యెడల మనవారు మనగ్రంథములలో మఱియొకవిధముగా వ్రాసియున్నను మన మవి పాటింపఁదగినవి కావు. “వాలిమాత్ర మింద్రపుత్రుఁడు గాఁడా?” అని యందురేమో! మొదట నది విశ్వసింపఁదగినదే కాదు. వాదసౌకర్యార్థము క్షణకాల మొప్పుకొన్నను తండ్రి యింద్రుఁడగుట కొమరుని కేమియోగ్యత నాపాదించును? ఎవరియదృష్టము వారిదే కనుక నది యంత సరైనయుక్తిగాఁ గనుపట్టదు. దీనిం బట్టి చూచినను స్త్రీలకు వివాహవిషయమున స్వాతంత్ర్యము నిచ్చివాద మనియు నంతమాత్రమున వారికిఁ బాతివ్రత్యము పోవనేర దనియుఁ దేలుచున్నది. ఈమె మహాపతివ్రత యని నేను వేఱే చెప్పనక్కఱలేదు కదా! ఇందులోమా

త్రము కొంచెము జాతిమతాదివైషమ్యము పొడకట్టుచున్నది. అది మనము స్వీకరింపఁగూడదు. ఇఁకను:—

అహల్య

ఈమె నప్పటికిని నిప్పటికినిగూడ నిందార్హురా లనియే మనము భావింపవలయును. శ్రీరామునిపాదరజ మీమెను పవిత్రఁగా జేసిననను కథ బొత్తిగా మనకు విశ్వాస్యము కాదు. అంతకుఁ బూర్వ మీమె శిలయై శాపవశమున నున్న దనుట యంతకుముందే నమ్మఁగూడదు. ఈమె దుశ్శీలమునకతముననే కాఁబోలును! గౌతముఁడు రచించిన తర్కశాస్త్ర మంతవిరుద్ధముగా నున్నయది. ఆ శాస్త్రము నీముని యీ విరహదినములలో వ్రాసియుండవచ్చునని తెలుచున్నది. పాపము! "శ్లో॥ స్వస్థే చిత్తే బుద్ధయు స్సంభవంతి" అని కదా! చెప్పుదురు. దేనికైనను బుద్ధి స్వాస్థ్యము ముఖ్య మనక తప్పదు. ఏది యెట్లైనను నీమెను బూర్వులు పతివ్రతనుగా నొప్పుకొన్నను మన మొప్పఁ గూడదు. సంఘసంస్కరణలక్షణ మిక్కుమినియందు బొత్తిగాఁ గనపట్టదు. ఈమెంబట్టి స్త్రీలు నేర్చుకొఁదగినసంగతులు లేవు. ఆయాచరిత్రములకుఁ దగిన కవులు కొందఱుండుట మనకు ముఖ్యావసరమే కాన నట్టివారిం గొందఱఁజేసి చూపించి యింతతో విరమించుచున్నాఁడను.

కుమకుళ్ల-కుళ్లారాముకవి :— ఇతఁడు కర్ణాటకదేశస్థుఁడే యైనను చదువుకొన్నది బంగాళీము గనుక నజవములోఁ గవి

త్వము చెప్పమొకలిడి ఓఁడ్రభాషలో ననేకప్రబంధములు రచియించి యురబ్బులను సంతోషపెట్టిన మహాకవి. ఇతనికి సంస్కృతములోఁ బ్రవేశము లేదన వలసుపడుచున్నను; ఆంధ్రము రాదని గోష్ఠిగాఁ జెప్పవనకాశము లేదు. ఇతఁడు నానాభాషలు వచ్చినవాఁడును, సరసముగా రచింప నేర్పుగలవాఁడును నని యీ యుదాహరించెడి పద్యమే వేనోళ్ళ ఘోషింపనచ్చును.—

"శ్లో|| యూయంతంత్రసిడోన్ తథాపి నోకినల్ తస్మాన్మమాయాగర్కీ
నోగోసార్ పదరాసుకాయకరితం హింగేందుబాయోందునం
నింగతూర్పారయ నింగకూడవిషువర్ నీవాడనంటన్ గదా !
కిస్మాస్తేమయి బోల్రహూంలశిసునో తిక్నేర్ నమేరేడపర్"

దీనివలనఁ బ్రధానముగా సులభశైలి యులనలుపడగిన యితరభాషలయందుఁగూడ నిమ్మహాకవికిఁ బ్రవేశ మున్నదని తేలుచున్నదికదా ? విసంధి మొదలగు శబ్దదోషములును, అసన్వయము మొదలగు నర్థదోషములును నీపద్యమునఁ గనుపట్టినను మనకు రసము ప్రధానము గనుక నవి యంతగాఁ బాటింపక యతిభంగములు వెదుకక శృంగారరసమే కాక తక్కిన రసములుగూడ లేకుండ నిట్లు రచించుటయే కష్టమని మనము సంతసింపవలసియున్నది. ఇయ్యాఘుని కవిత్వముతో స్వకపోలకల్పిత మించుకయు లేకున్నను; పూర్వకవుల ఛాయలు లేవని వర్ణింపలేము. ఇతఁడు వ్రాసిన ప్రబంధము లనేకము లున్నను నందు "మార్జాలికాపరిణయము" ముఖ్యమైనది. ప్రతిపద్య

రసాత్మకమ్ముగుకతన నందలి పద్య మేది యుదాహరింపకుండుట కును నోరాడక యూరకుంటిమి.

ఇక ముదుగుళ్ళ-ముచ్చట్లరామకవి :— ఈతఁడొక యాంధ్రమమాత్రమే స్వదేశభాష యగుటచేఁ జక్కఁగా సంపాదించి యితరభాషాప్రవిష్టు లగువారు వసించుచుండు నెలవుల నసించు చుండుటచేఁ గొంత కాకున్న మఱికొంతయైనను తెలిసికొని కవిత్వము చెప్పనేర్చిన కవిశిఖామణి. ఇతఁడు తక్కినభాష తెలిసికొనను రాకపోయినను వానిలోనిదిక్కుల సంస్కృత మాంధ్రములోఁ జేరియుండుటఁ బట్టి తత్సామాన్యమున్నను గని నేర్చిన మాట కొందఱు పండితుల పరిచితివలనను నాభాషలోఁగూడ నసదృశ నిరంకుశ నిస్సంశయ నిరుపమాన పాండిత్యమును సంపాదించి యందలి గ్రంథముల సత్కీర్తిఘనమునకుఁ దెలుఁగులోనికిఁ దెచ్చిన కవితాధురంధరుఁడు. ఈ యసమానకవితాకల్ప గ్రంథములను వానిపై నితరులయభిప్రాయములును గల పుస్తకములు గొన్ని నేనిచ్చుటకే తెచ్చియున్నాఁడను గాన నయ్యవి చూచి విశేష గుణగ్రహణ మొనరింతురని యితనివిషయ మింతతో వదలి మఱియొక కవితల్లజుని చరిత్రము మొదలిడుచున్నాను.

తరుకూరు-భ్రమరేశ్వరకవి:— ఈయన కెంతఁ పాండిత్యమున్నదో యెవ్వరును నెఱుఁగనేరరు గాని కవిత్వముమాత్రము కడు జిగిబిగిగా నుండును. అందొక పద్య ముదాహరించు చున్నాను. ఈయన కితరభాష బొత్తిగా రాదనియే కాక యా

పలయందు రుచిగూడ నంతగా లేదని వాదుక. ఈ పద్యతా త్పర్యమును మీకు వెల్లడింపఁగలదు.

" క. గుంఢాళ్లు భూంఢలై యా
వంశీముం శీలఢీమ్ని నహ్వారె మీకుఙ్
జెంఢాల్ మునుంఢలకు హా!
నెంఢాల్ గుంఢాల్ సమేసు వి విు భళిరే!

ఇందులో యతిప్రాసము లుండుటంబట్టి తెలుఁగనక నేను కదా! తక్కినవి బీజాక్షరము లని తోఁచుచున్నవి. అవి యిప్పటివారికంత రుచి గలిగింపక పోవుటయేగాక నమ్మికగూడఁ బుట్టింపనేరవు. ఈయన యీ కాలపువాఁడే యనను బూర్వకాలమునవాఁ డనకవచ్చు నని కొంద ఱందురు కాని కొందఱీతని యున్ జెప్పలేక యూహించుచున్నారు. ఇంకను ననేకులు మహాకవులు కలరు. వారిని గూర్చి యింకొకసారి ముచ్చటింపఁ దలచి యిప్పటికి విరమించుచున్నాను. నే నీనాఁ డుపన్యసించిన సంగతులలో మీ కెవ్వరికైన విరుద్ధము లున్నట్లు తోఁచినచో నిస్సంకోచముగా చెప్పవచ్చును. భగవంతుఁడు మనకుఁ ద్వరలో నాయాయీమాట్లాడుకుఁ దోడ్పడి కార్యసిద్ధి నొసఁగుఁ గాత !!!

(అని విరమించును.)

సంశ :— దేవరవా రీనాఁ డుపన్యసించిన సంగతులు విరుద్ధములే కాకపోవచ్చును. కాని చాలభాగములు మాకు

మాత్రము విరుద్ధములుగాఁ గన్పట్టుచున్నవి. తఱచుగా నీమా యుపన్యాసములు వినఁగా వినఁగా మనసునకుఁ బట్టి పూర్వా చారాదరము తొలఁగిపోయి యుండు విశేషాదరము కలుగక పోదు. ఇంతకును మీరు మమ్ము బాగుచేయ నెంచి యుంటిరేని శ్రమపడుచుఁ గొనుచున్నా రని మాత్రము నుడువలేకపోవుచున్నా రిందులో సందేహము లుండకతీరదు. ఒకవేదమును బట్టియే యనే కానేక మతములు సాధించినట్లు తమరును గొన్ని సంగతులు సాధించియున్నారు. అవి మిక్కిలి నూతనములు. ఆచారస్థు లోనికి వచ్చినపిమ్మటఁ బ్రాచీనములే కాఁగలవు. ఇంతవరకు ప్రశ్న మిచ్చినందులకు క్షమింతురుగాక !!!

(అని యందఱును నిష్క్రమింతురు.)

త్రిలోకీవిజయము

సంపూర్ణము.

రాజమండ్రి "అవంతి ప్రెస్" నందు ముద్రింపబడినది.

ముఖ్యమైన సవరణలు.

పేజీ	పంక్తి	తప్పు	ఒప్పు
20	9	కొంచు	కొంత
27	17	ఉష	ఉప
27	21	నువ	నుప
28	10	ఏక్క	ఎక్క
28	13	వుఁడు	పుఁడు